




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శుక్రవారం 25-4-2025 పేజీలు: 8


### గ్రామాభివృద్ధికి

## పంచాయితీలే మూల స్తంభాలు

### కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, మేజర్ న్యూస్, ఏప్రిల్ 24:** గ్రామాల అభివృద్ధికి పంచాయతీలే మూల స్తంభాలు అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్‌పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకంగా మారిందని, ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగిన అధికారులుగా పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు గొప్ప బాధ్యతను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో స్వయం సమృద్ధికి సర్పంచులు, వార్డు సెక్రటరీలు సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో ప్రభుత్వ పథకాల పాత్రను ఆయన విశదీకరించారు. స్వయం శాసనం – గ్రామాల బలపాటు అనే దృక్పథంతో పంచాయతీలను అభివృద్ధి దిశగా నడిపించాలని సూచించారు. పీఎం సూర్యఘర్ పథకం కింద జిల్లాలో ఎంపికైన గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించారు. (తరువాయి 2వ పేజీలో)

### వసూళ్ల రాజాలు..

# కార్పొరేటర్లు



- **రాత్రి పారిశుధ్య కార్మిక పోస్టుల దందా**
- **ఒక్కో పోస్టుకు రూ.1.5 లక్షలు వసూలు**
- **ఉన్నతాధికారులకు సమాచారం లేకుండానే రాత్రికి రాత్రి నియామకాలు**
- **కొద్ది రోజుల క్రితం జోన్-8లో వెలుగు చూసిన వ్యవహారం**
- **ఇపుడు అదే పోస్టుల పేరుతో మరికొందరు వసూళ్లకు సిద్ధం**

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

జీవీఎంసీ కార్పొరేటర్లలో కొందరు వసూళ్ల రాజాల అవతారమెత్తారు. సులభ్ కాంప్లెక్స్‌ల నిర్వాహకుల నుంచి భవన నిర్మాణదారుల వరకు ఏ ఒక్కరినీ వదలడం లేదు. ప్రతి పనికి ఒక రేట్ నిర్ణయించి అనుచరుల ద్వారా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. పాలకవర్గ పదవీ కాలం కేవలం మరో 11 నెలలు మాత్రమే ఉంది. ఈ కొద్ది సమయంలో రూ.కోట్లు వెనకేసుకోవాలని మాస్టర్ ప్లాన్ వేస్తున్నారు. ఇందుకోసం వార్డులో పారిశుధ్యం సరిగా లేదని వంకలు పెడుతున్నారు. రాత్రి పారిశుధ్య కార్మికులను నియమించాలని అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఈ నియామకాల బాధ్యతలను తమకే అప్పగించాలని, తమ వారినే పనుల్లో పెట్టుకోవాలని హుకుం జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జీవీఎంసీ జోన్–8 పరిధిలో ఇద్దరు కార్పొరేటర్ల దందా చర్చనీయాంశమవుతోంది. జీవీఎంసీ ఉన్నతాధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా రాత్రికి రాత్రి 22 మంది పారిశుధ్య కార్మికులను పనుల్లోకి పెట్టేసుకున్నారు. ఒక్కో కార్మికుడి నుంచి రూ.1.5 లక్షల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అయినప్పటికీ అధికారులు నోరు మెదపలేక సైలెంట్‌గా ఉండిపోయారు. తాజాగా వారి బాటలోనే మరికొంత మంది కార్పొరేటర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

#### కార్మికుల కొరత పేరుతో..

జీవీఎంసీ పరిధిలో పలు వార్డులో కార్మికుల కొరత పేరుతో వసూళ్ల దందాకు తెరతీయాలని కొందరు కార్పొరేటర్లు భావిస్తున్నారు. వాస్తవానికి గత రెండు నెలల క్రితమే ఈ ప్లాన్‌ను అమలు చేయాలని ఆలోచన చేశారు. అయితే దీనికి టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు అంగీకరించలేదు. మేయర్‌పై అవిశ్వాసం నెగ్గిన తరువాత తమ హయాంలో కార్మికులను నియమించుకుందామని వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అలాగే కొత్తగా రాత్రి పారిశుధ్య కార్మికుల నియామకాలను ఆపాలని అధికారులకు సైతం అల్టిమేటం జారీ చేశారు. అందరూ అంగీకరించినప్పటికీ.. ఇద్దరు కార్పొరేటర్లు మాత్రం ఆగలేదు. తమ వార్డుల్లో వెంటనే కార్మికులను నియమించాలని జోన్ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చారు. దీంతో అధికారులు సైతం చేసేదేమీ లేక కార్పొరేటర్లు చెప్పిన విధంగా నెల రోజుల క్రితం రాత్రికి రాత్రి 22 మంది పారిశుధ్య కార్మికులను పనుల్లోకి ఎక్కించారు. కార్పొరేటర్లు ఒక్కో కార్పొరేటర్ నుంచి రూ.1.5 లక్షలు వరకు వసూలు చేసినట్లు సహచర కార్పొరేటర్లే చెవులు కొరుక్కుంటున్నారు. తాజాగా అవిశ్వాస తీర్మానం ప్రక్రియ పూర్తయింది. మేయర్ పీఠం కూటమి సొంతమైంది. ఈ నెల 28వ (తరువాయి 2వ పేజీలో)

### ప్రజలకు సేవ చేయడమే

## పోలీసు లక్ష్యం కావాలి

### సీపీ శంఖబ్రత బాగ్జి




### నేడు డీఆర్సీ సమావేశం: డోలా



**విశాఖపట్నం, మేజర్ న్యూస్, ఏప్రిల్ 24:** జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం ఉదయం 10.00 నుంచి 1.00 గంట వరకు జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, పలు కీలక ప్రాజెక్టు అంశాలపై చర్చించనున్నారు.

### గ్రీన్ విశాఖ మిషన్ లక్ష్యం 1 మిలియన్ ప్లాంటేషన్

#### విశాఖపట్నం పోర్టు, జిల్లా యంత్రాంగం సంయుక్త కార్యాచరణ



(విశాఖపట్నం, ప్రత్యేక ప్రతినిధి)


స్వచ్ఛతా కాంపెయిన్ 4.0 స్వచ్ఛతాహీ సేవలో భాగంగా ఏక్ పేడ్ మా కే నామ్ పేరుతో మేగా ప్లాంటేషన్ డ్రైవ్ ను విశాఖపట్నం పోర్టు ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో పలు చోట్ల నిర్వహించింది. పర్యావరణ పరిరక్షణలో స్థానికులను భాగస్వాములుగా చేస్తూ పోర్టు ఈ కార్యక్రమాలను చేపట్టింది. వచ్చే మూడేళ్లలో 1 మిలియన్ మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది. పోర్టు పిలుపునకు విశాఖ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి పర్యావరణ పరిరక్షణకు బృహత్తర కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ముందుకు తీసుకువెళ్లేందుకు కలెక్టర్ ముందుకు వచ్చారు. (తరువాయి 2వ పేజీలో)

### 26న డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం

**విశాఖపట్నం, మేజర్ న్యూస్, ఏప్రిల్ 24:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి సంబంధించి ఈనెల 26న శనివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో కార్పొరేషన్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ఈనెల 26 న ఉదయం 11

(తరువాయి 2వ పేజీలో)

## బాడంగి ఎంపీడీవో రామకృష్ణ కు "బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డు"



**బాడంగి, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా, మండల స్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు ప్రభుత్వం ప్రకటించిన పురస్కారాల్లో భాగంగా బాడంగి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంబంగి రామకృష్ణ "బెస్ట్ ఎంప్లాయి అవార్డు" అందుకున్నారు దీనిని మండలం ను అన్ని విధాల అభివృద్ధి చేసినందుకు ఆయనకి ఈ అవార్డు వచ్చింది ఈ పురస్కారాన్ని గురువారం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చేతుల మీదుగా ఆయన స్వీకరించారు. ఇది బాడంగి మండలానికి ఎంతో గర్వకారణంగా నిలిచింది ఈ సందర్భంగా బాడంగి మండల పరిషత్ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులవారి తరపున ఎంపీడీవో రామకృష్ణ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు వారితో పాటు పార్టీలకతీతంగా మండల నాయకులు ప్రజా ప్రతినిధులు బాడంగి మండలం ప్రజలు ఆయనకు అభినందనలు తెలియ పరిచారు ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచిందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పార్టీలకతీతంగా నాయకుల అందరితో సమన్వయంతో పనిచేసిబాడంగి మండలంను అన్ని విధాలా మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు తనకు అభినందనలు తెలిపిన వారందరికీ పేరుపేరునా ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు ఎంపీడీవో ఎస్ రామకృష్ణకు ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయనగరం జిల్లా ఉత్తమ అధికారి అవార్డు కూడా జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్ చేతుల మీదుగా అందుకోవడం గమనార్హం

## ఉగ్రదాడి అమానవీయ చర్య



**బొబ్బిలి ఏప్రిల్ 24: మేజర్ న్యూస్:** జమ్మూ కాశ్మీర్ ,పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రదాడికి పాల్పడినసంఘటన అమానవీయ చర్య అని, ఉగ్రవాదులను కూకటివేళ్ళతో పెకిలించి అందుకు భాద్యులైన వారిని కఠినంగా శిక్షించి సహకరించిన వారికి తగిన గుణపాఠం చెప్పాలని రోటరీ జిల్లా అధ్యక్షులు ,కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జ్ సి రాజు అన్నారు. విహారయాత్రకు వెళ్లిన పర్యాటకుల పై విచక్షణారహితంగా కాల్పులు జరపడం తీవ్ర విషాదాన్ని కలిగించే సంఘటన అని అన్నారు .మన రాష్ట్రానికి చెందిన ఇరువురు ఆ దాడిలో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టం అన్నారు ఆకుటుంబాలకు రోటరీ సంస్థ సంతాపాన్ని తెలియచేస్తున్నదని అన్నారు. గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పహల్గాం లో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిలో మరణించిన కుటుంబాలకు సంఘీభావం తెలియచేస్తూ,ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాతపెట్రోల్ బంక్ నుండి బస్ కాంప్లెక్స్ కూడలి వరకు ర్యాలీ ని క్లబ్ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసన్, కార్యదర్శి సిహెచ్ జె ప్రవీణ్ లు నిర్వహించారు. ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్నారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు శ్రీ హరి, కె రామ కృష్ణ, కె నాగ రాజు, కృష్ణ మోహన్, శ్రీనివాసరావు,దుర్గ ప్రసాద్.చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పిరిడి సర్పంచ్ వరలక్ష్మిని సన్మానిస్తున్న ఎంపీడీవో రవికుమార్



**బొబ్బిలి, ఏప్రిల్ 24: మేజర్ న్యూస్:** పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పిరిడి సర్పంచ్ తుట్ట వరలక్ష్మి ని గురువారం ఎంపీడీవో పి. రవికుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా సచివాలయం లో గ్రామసభ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ మేజర్ సర్పంచ్ మరియు మెంబర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాగాన రంగారావు, ఈఓపిఆర్డీ అల్లు భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఆయా వార్డు సభ్యులు, ప్రజలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## వసూళ్ల రాజాలు.. కార్పొరేటర్లు

తేదీన పీలా శ్రీనివాసరావు మేయర్‌గా ఎన్నుకునేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ లోగా తమ వార్డుల్లో పారిశుధ్య కార్మికుల నియామకాల ప్రక్రియను చేపట్టాలని పలువురు అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. మేయర్ ఎన్నిక పూర్తయిన వెంటనే డబ్బులు చెల్లించిన వారికి నియమించుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

### రూ.1.5 లక్షలకు పైగా డిమాండ్..

తాత్కాలిక ప్రాతిపాదికన అత్యవసర పనుల నిమిత్తం తీసుకున్న ఈ రాత్రి పారిశుధ్య కార్మికుల నుంచి పలువురు కార్పొరేటర్లు భారీగా వసూలు చేయాలని భావిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఒకసారి పారిశుధ్య కార్మికుడిగా చేరితే ఉద్యోగం నుంచి తొలగించడమంటూ జరగదని కార్పొరేటర్లు కార్మికులను నమ్మించి వారి నుంచి రూ.1.5 లక్షలకు పైగా డిమాండ్ చేస్తున్నారన్నది బహిరంగ రహస్యమే. ఒక్కో వార్డులో 10 నుంచి 15 మంది కార్మికులను నియమించుకోవాలని భావిస్తున్నారు. ద్వారా రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు వెనకేసుకోవచ్చున్న ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. తాత్కాలిక పోస్టు కోసం ఇంత భారీ మొత్తంలో డబ్బు వసూలు చేయడాన్ని కొందరు తప్పుబడుతున్నారు. అవుట్‌సోర్సింగ్ విధానంలో తీసుకున్నా వారికి కొంత ఉద్యోగ భద్రత ఉంటుంది. ఎటువంటి ఉద్యోగ భద్రత లేని పోస్టులకు రూ.1.5 లక్షలు వసూలు చేయడం గమనార్హం. వీరిని విధుల నుంచి తొలగిస్తే.. కార్మికులు రోడ్డున పడే పరిస్థితి వస్తుంది.

## గ్రీన్ విశాఖ మిషన్ లక్ష్యం 1 మిలియన్ ప్లాంటేషన్



ఇందులో భాగంగా గ్రీన్ విశాఖ మిషన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఇందులో భాగంగా నగరంలో ఉన్న అన్ని ప్రభుత్వ విభాగాలు, ఎన్జీవోస్, స్కూల్స్, కాలేజీలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రీన్ విశాఖ మిషన్ ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలను చర్చించేందుకు అన్ని విభాగాలతో ప్రతి గురువారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. గ్రీన్ విశాఖ మిషన్ లో భాగంగా 1 మిలియన్ ప్లాంటేషన్ ను చేపట్టనున్నారు. తొలి విడత 3.5 లక్షల మొక్కలను పోర్టు సిద్ధం చేయనుంది. ఈ మొక్కలను నగరంలోని జీవీఎంసి, విఎంఆర్డీఏ, అటవీశాఖ, వివిధ పరిశ్రమలు, స్కూల్స్ కాలేజీలు, ఎన్జీవోలు మరియు ఇతరులకు వారి అవసరాల మేరకు సరఫరా చేస్తున్నారు. తదుపరి సంవత్సరం మరో 3.5 లక్షల మొక్కలను పోర్టు అందించనుంది. సంస్థల అవసరాలకు అనుగుణంగా ఈ మొక్కలను వారివారి పరిధిలో నాటుకోవాల్సి ఉంటుంది. ఇక చివరి విడతను 2026-27 ఏడాదికి సిద్ధంచేసి అందించనున్నారు. దీంతో వచ్చే మూడేళ్లలో విశాఖపట్నం పోర్టు జిల్లా యాంత్రాంగం సంయుక్తంగా గ్రీన్ విశాఖ మిషన్ ను పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు. కాగా 1 మిలియన్ ప్లాంటేషన్ లో భాగంగా విశాఖపట్నం పోర్టు ఏజెన్సీలోని పలు పాఠశాలలో 21 వేల మొక్కలు నగరం చుట్టు పక్కల ప్రాంతాల్లో వివిధ ఎన్జీవోలతో కలిపి ఇప్పటికే లక్ష మొక్కలు నాటే ప్రక్రియను పూర్తిచేసింది. ప్లాంటేషన్ లో భాగంగా మామిడి, సపోట, కస్టర్డ్ ఆపిల్, కొబ్బరి, చింత వంటి పండ్ల రకాలు, వేప, బాద%శీ%, కదంబ, డెలోనిక్స్, మహోగని వంటి అటవీ జాతులను అందిస్తున్నారు. ప్రతి గురువారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీన్ విశాఖ మిషన్ పై వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, విభాగాల అధికారులు, పరిశ్రమల ప్రతనిధులు, ఎన్జీవోలతో సమీక్షను నిర్వహించి ప్లాంటేషన్ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలిస్తున్నారు. విశాఖపట్నం పోర్టు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా ముందుకు తీసుకువెళ్లడంలో విశాఖ జిల్లా యాంత్రాంగం కీలకంగా వ్యవహరిస్తోంది.

## 26న డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం

గంటలకు జరుగబోవు జివిఎంసి కౌన్సిల్ సమావేశానికి హాజరవుతున్న ఎక్స్ అఫీషియో మెంబర్లు మరియు వార్డు మెంబర్లకు కౌన్సిల్ హాల్ ప్రాంగణంలోనికి ప్రవేశించిన పిదప వారి మొబైల్ ఫోన్ లను ఫ్లైట్ మోడ్ లో పెట్టుకోవలసినదిగా సూచించడమైనదని, ఎక్స్ అఫీషియో మెంబర్ మరియు వార్డ్ మెంబర్లకు మాత్రమే సమావేశ మందిరంలోనికి అనుమతి ఉంటుందని, ఇతరులను ఎవరినీ కూడా కౌన్సిల్ సమావేశం ప్రాంగణంలోనికి అనుమతించబడరని మరియు వార్డు మెంబర్లు తమ ఐడెంటిటీ కార్డు తో హాజరు కాగలరని, ఈ సమావేశానికి నియమించిన రో అధికారులకు, ఐడెంటిఫికేషన్ అధికారులకు సహకరించవలసిందిగా కోరడమైనదని కలెక్టర్ తెలిపారు.

## పంచాయితీలే మూల స్తంభాలు

జడ్పీ చైర్‌పర్సన్ జె. సుభద్ర మాట్లాడుతూ, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1993 ఏప్రిల్ 24 నుండి దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు నూతన పునాదులు ఏర్పడ్డాయని గుర్తుచేశారు. ప్రతి గ్రామం అభివృద్ధిలో ముందుండేందుకు పంచాయతీ ప్రతినిధులు నిధుల సమీకరణపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. అనంతరం మోడల్‌గా సేవలందించిన సర్పంచులను మెమెంటోలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ బి. సత్యవతి, డిప్యూటీ సీఈఓ రాజ్ కుమార్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



**సీతానగరం, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:** పహల్గాం ఉగ్ర దాడికి నిరసనగా మండలంలో చె ల్లమనాయుడు వలస లో టిడిపి నాయకులు గ్రామ పెద్ద పారినాయుడు ఆధ్వర్యంలో ఉగ్ర దాడిని ఖండిస్తూ స్థానికులతో కలిసి కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అమాయకులైన పౌరులు, పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం అనాగరిక,అమానవీయ చర్య అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే పోలీసు లక్ష్యం కావాలి

**మధురవాడ, మేజర్ న్యూస్, ఏప్రిల్ 24:** ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేయాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. మధురవాడ వైయస్సార్ కాలనీలో నాలుగవ అంతస్తుపై నుండి దూకేయడానికి ప్రయత్నించిన మహిళ కేసులో సకాలంలో స్పందించి చాకచక్యంగా మహిళను కాపాడడంలో పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించారన్నారు. అదేవిధంగా మధురవాడలో పెను విషాదాన్ని నింపిన ప్రేమోన్మాది దాడి కేసులో యువతిని రక్షించిన పీ.ఎం.పాలెం ఎస్.ఐ.భాస్కర్‌కు గురువారం పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన ఉన్నత అధికారుల సమావేశంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ప్రశంసాపత్రంతో పాటు సన్మానం చేసి, అభినందనలు తెలిపారు. ప్రజలకు కష్టాలలో భరోసా అందించడమే పోలీసు లక్ష్యమని, విధి నిర్వహణలో ధైర్య సాహసాలు ప్రదర్శించి ప్రాణాలు కాపాడడం గొప్ప విషయమని... ఎస్.ఐ.భాస్కర్ ప్రజల మన్ననలు పొందడం అభినందియమని సీపీ శంఖబ్రత బాగ్చి అన్నారు. విశాఖలో శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్క పోలీసు చిత్తశుద్ధితో పనిచేయాలని సీపీ పిలుపునిచ్చారు. ప్రజలకు నిరంతరం పోలీసులు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.




## అయ్యప్ప స్వామి విగ్రహయంత్ర పునఃప్రతిష్ఠ

కరపత్రాలను విడుదల చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు .



నర్సీపట్నం, ఏప్రిల్ 24. మేజర్ న్యూస్ : అనకాపల్లి జిల్లానర్సీపట్నం అయ్యప్ప స్వామి వారి విగ్రహయంత్ర పునఃప్రతిష్ఠ కరపత్రాలను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు.శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం నర్సీపట్నం ఆధ్వర్యంలో మే 6 మంగళవారం నుండి మే 8 గురువారం వరకు ఈ పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు %-% శ్రీమతి పద్మావతి దంపతులు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ %-% శ్రీమతి సువర్ణ దంపతులు, మున్సిపల్ కౌన్సిలర్ 25వ వార్డు రాజేష్ %- శ్రీమతి దివ్యశ్రీ దంపతులు పాల్గొననున్నట్లు ఆలయ సేవాసంఘం వెల్లడించిందివిగ్రహ యంత్ర పునఃప్రతిష్ఠ ముఖ్య ఘట్టాలు తేది మంగళవారంశైవ ఆగమ సంప్రదాయంలో తూ.గో. జిల్లా పెదపర్తి వాసి యలమంచు కృష్ణమూర్తి శివాచార్య గారి నేతృత్వంలో మృత్సంగ్రహణం, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ, కలశారాధన, మూల మంత్ర హోమములు, ధ్వజారోహణం, తీర్థప్రసాదాల పంపిణీ జరుగును.గవ్యాంత పూజ, వాస్తుపూజ, క్షీరాభిషేకం, గ్రామప్రదక్షిణం, ధాన్యాధివాసం, శాంతిహోమం, దేవతా హోమములు నిర్వహించబడతాయి. సాయంత్రం 4 గంటలకు విగ్రహమూర్తుల ఊరేగింపు %ఒ% రథయాత్ర నిర్వహించనున్నారుతేది: 08-05-2025 గురువారఉదయం 5 గంటలకు సంకల్పం, యంత్ర పూజ, గర్తన్యాసం, రత్నన్యాసం, ద్రవ్యనిక్షేపణం, అనంతరం ఉదయం 6:54 నిమిషాలకు ఉత్తర నక్షత్ర%-%వృషభ లగ్నములో యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, కళాన్యాసం, జీవన్యాసం, కుంభాభిషేకం, దీక్షావిమోకము, ధ్వజావరోహణం, శాంతిపఠనం జరుగనున్నాయిమధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నారు.

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం.



పాయకరావుపేట ఏప్రిల్ 24 మేజర్ న్యూస్. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పాయకరావుపేట మేజర్ పంచాయతీలో ఉప సర్పంచ్ జగతా భవాని ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు పంచాయతీరాజ్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత, పంచాయితీ విధి విధానాలను ఈఓపిఆర్డి సిహెచ్ చంద్రశేఖర రావు వివరిం చారు. ఈ కార్యక్రమంలో జగతా శ్రీను, వార్డు సభ్యులు మలిపెద్ది వెంకట రమణ, నారపరెడ్డి పద్మావతి, పిరాది రాజు, పంచాయితీ కార్యదర్శి అప్పల శివరాం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మునగపాక ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు మండల పరిషత్ అధ్యక్షురాలు మల్ల జయలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎం ఉషారాణి తెలిపారు, ఈ సమావేశానికి ఈ సమావేశానికి మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, మండలంలో గల అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు, ఉదయం 11 గంటలకు హాజరుకావాలని ఎంపీడీవో ఎం ఉషారాణి తెలిపారు

## అక్రమ మైనింగ్ పట్ల భూగర్భ గనుల శాఖ చర్యలేవి?

రావికమతం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్: మండలంలో బాహాటంగా జరుగుతున్న బ్లాక్ మెటల్ తవ్వకాలుపై భూగర్భ గనుల శాఖ ఉదాసీనతగా వ్యవహరిస్తుందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే రావిక మతం నుంచి గొప్ప వెళ్లే రహదారి ప్రక్కన గుడివాడ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 338/ 2 లో ఉన్న కొండపైన బుధవారం భారీ యంత్రాలను ఏర్పాటుచేసి తవ్వకాలు జరుపుతున్న వాస్తవాన్ని గొంప గ్రామస్తులు ఫిర్యాదు చేసేవరకు ఫిర్యాదు చేసే వరకు రెవెన్యూ, భూగర్భ గనులు శాఖ అధికారుల దృష్టికి రాకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రభుత్వ ఆస్తులను



కాపాడేందుకు పంచాయతీ కార్యదర్శి, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, గ్రామ సహాయకుల వ్యవస్థ ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధి కారులు తవ్వకాలు జరుగుతున్న కొండపైకి వెళ్లి యంత్రాలను స్వాధీనం చేసుకొని 24 గంటలు పూర్తయినప్పటికీ భూగర్భ గనుల శాఖ అధికారులు పత్తా లేకుండా పోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తవ్వకాలు వెనుక బలమైన రాజకీయ హస్తం ఉందని గుసగుసలు వినిఎ ి స్తున్నాయి. ఈ కారణంగానే అధి కారులు విచారణకు మీనమేషాలు లెక్కిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది.

## పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరశిస్తూ జనసేన నాయకులు మౌన దీక్ష



నర్సీపట్నం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్

జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరశిస్తూ జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గురువారం నర్సీపట్నం జనసేన పార్టీ నాయకులు మౌన దీక్ష చేపట్టారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ ఈ దాడిలో 28 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత దారుణమన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి గుణపాఠం చెప్పాలన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘటనలో ప్రాణాల కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగడ సానుభూతి తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లాడ సురేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, గొలుగొండ మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు, ఎస్సీ సెల్ నియోజకవర్గ, అధ్యక్షులు కొనా నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## పాల్తేరు టిడిపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా కొంకిపూడి రమేష్.



పాయకరావుపేట ఏప్రిల్ 24 మేజర్ న్యూస్. తెలుగుదేశం పార్టీ పాల్తేరు గ్రామ శాఖ అధ్యక్షులుగా కొంకిపూడి రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు రమేష్ మాట్లాడుతూ తనని నమ్మి పదవి బాధ్యతలు అప్పగించిన హోంమంత్రి వంగలపూడి అనితకు టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు,టిడిపి సీనియర్ నాయకులు దేవవరపు రాజుబాబుకు టిడిపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.తెలుగుదేశం పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని రమేష్ తెలిపారు

## నర్సీపట్నం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 73వ వార్షికోత్సవ వేడుకలు.

నర్సీపట్నం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్: నర్సీపట్టం మున్సి పాలిటీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంకునాయుడు ప్రభుత్వ పాఠశాలలో 73 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్య క్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు ముట్లాడుతూ నేను ప్రభుత్వ పాఠశాల లో చదువుకొనే ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీసకొని పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్ర మానికి చేసిన మండల విద్యాశాఖ అధికారి చిడిపల్లి తలుపులు మాట్లాడుతూ



పాఠశాల ప్రధాన పాంధ్యాయులు ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం అభినంద నీయమని అన్నారు. మరొక మండల విద్యాశాఖాధి జి. నాగేంద్ర మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇటు మటి కార్యక్రమాలు పిల్లల్లో అంతర్గతంగా దాగి వున్న నైపుణ్యం దోహద పడ తాయని తెలిపారు.ఈ కార్యక్ర మానికి పాఠశాల ప్రధాన్పాధ్యా యులు డి గోపీనాథ్ అక్ష్యక్షత వహించారు. కౌన్సిలర్ దివ్య దంపతులు, మాజీకమిటీ చైర్ పర్సన్ దేవి, వార్డు పెద్దలు చింటూ. ఉపాధ్యాయుల . సునీత, సత్యవాణి, శివ, మరియు విద్యార్థిని ఈ కార్యక్రమంలో 5 వ తరగతి గ్రాడ్యుయేషన్ పట్టాలను అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం.



పాయకరావుపేట ఏప్రిల్ 24 మేజర్ న్యూస్.

పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పాయకరావుపేట మేజర్ పంచాయతీలో ఉప సర్పంచ్ జగతా భవాని ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. పంచాయతీరాజ్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత, పంచాయితీ విధి విధానాలను ఈఓపిఆర్డి సిహెచ్ చంద్రశేఖర రావు వివరించారు.ఈ కార్యక్రమంలో జగతా శ్రీను, వార్డు సభ్యులు మలిపెద్ది వెంకటరమణ, నారపరెడ్డి పద్మావతి, పిరాది రాజు, పంచాయితీ కార్యదర్శి అప్పల శివరాం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి సాధనలో జిల్లాను
# ఆదర్శంగా నిలపాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్





**బొబ్బిలి, ఏప్రిల్ 24 : మేజర్ న్యూస్:** జిల్లాలో తలసరి ఆదాయాన్ని 15 శాతం పెంచే విధంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రణాళికలను రూపొందించమే కాకుండా, వాటిని చిత్తశుద్ధితో అమలుచేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించడం ద్వారా ఇతర జిల్లాలకు మన జిల్లాను ఆదర్శంగా మార్చాలని కోరారు. స్వర్ణాంధ్రఏ2047 విజన్ ప్లాన్ పై నియోజకవర్గ స్థాయి అవగాహనా కార్యక్రమం బొబ్బిలిలో గురువారం జరిగింది. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ ముందుగా మాట్లాడుతూ, విజన్ ప్లాన్ లక్ష్యాలను, జీడీపీ, జీవిఏలను వివరించారు. పది సూత్రాలను, వాటిని సాధించేందుకు అవలంబించాల్సిన మార్గాలను పవర్ పాయింట్ ద్వారా తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, 2047 విజన్ ప్లాన్ అమల్లో భాగంగా జిల్లా తలసరి ఆదాయాన్ని 15 శాతానికి పెంచాలని కోరారు. మన జిల్లా పరిస్థితులను బట్టి ప్రాథమిక రంగంలోనే ఎక్కువ అభివృద్ధిని సాధించే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమి సుమారు 3 లక్షల ఎకరాలు వరకు ఉందని, కానీ ప్రస్తుతం లక్షా,80 వేల ఎకరాలు మాత్రమే సాగు అవుతోందని, మిగిలిన భూమిని దశలవారీగా సాగులోకి తీసుకురావాలని సూచించారు. వివిధ రకాల పంటలు, అంతర్ పంటలను సాగు చేయాలని చెప్పారు. ఉద్యాన, వాణిజ్య పంటల సాగును విస్తరించడం, ఉత్పత్తిని, ఉత్పాధకతను, నాణ్యతను పెంచడం పై దృష్టి సారించాలని సూచించారు. గుడ్లు, పాలు, మాంసం ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అందుబాటులో ఉన్న చెరువుల్లో చేపల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. సేవా రంగం అభివృద్ధిలో కూడా జిల్లాలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, భోగాపురం విమానాశ్రయం ఏర్పాటైతే ఈ రంగంలో అవకాశాలు ఎక్కువవుతాయని తెలిపారు. గ్రామ స్థాయి పరిస్థితులను, వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటికి తగ్గట్టుగా గ్రామ స్థాయి ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. మండల, గ్రామ స్థాయి అధికారులంతా ఈ ప్రాంతాన్ని తమ సొంత ప్రాంతంగా భావించి, వినూత్నంగా ప్రణాళికలను రూపొందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. 2029 సంవత్సర లక్ష్యాలు, విజన్ 2047 విజన్ ప్లాన్ లక్ష్యాల సాధనలో క్షేత్ర స్థాయి అధికారులదే కీలక పాత్ర అని, ప్రతీ ఒక్కరూ ఆదిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వ్యవసాయశాఖ జేడీ వి.టి.రామారావు, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ వై వి రమణ, ఉద్యానశాఖ డిడి ఏవిఎస్ వి జమదగ్ని, ఏపీఎంఐపి పిడి లక్ష్మీ నారాయణ, మత్స్యశాఖ ఇంచార్జ్ డిడి విజయకృష్ణ మాట్లాడుతూ తమ శాఖా పరమైన లక్ష్యాలను వివరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి నూకరాజు, ఆర్డీవో రామ్మోహనరావు, ప్రకృతి వ్యవసాయం డిపిఎం ఆనందరావు, నాలుగు మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను కలెక్టర్ తిలకించి, రైతులకు నవధాన్యాల కిట్లను చేశారు అందజేశారు.

## కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలి



**బొబ్బిలి,ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:** కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ మే 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పట్టణ కళాసీ సంఘం కార్యదర్శి డి.వర్మ, ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు ఎం.గోపాలం, ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సాయికృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులపై దాడి పెరుగు తుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసి యాజమాన్యాలకు అనుకూలంగా లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చారని విమర్శించారు. కార్మికులు హక్కులు కోసం మే 20న సమ్మెను జయప్రదం చేయాలని మే 11న బొబ్బిలిలో కార్మిక సంఘాలతో సదస్సు నిర్వహించనున్నట్లు చెప్పారు. సదస్సుకు కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.గోపాలం ఉన్నారు.

## పేదలకు దుస్తులు పంపిణీ చేసిన సత్యసాయి ట్రస్ట్ సభ్యులు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 24: మేజర్ న్యూస్:** మండలంలోని కల్లేపల్లి గ్రామంలో శ్రీ సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంబించి పేదలకు దుస్తులు గురువారం పంపినీ చేసారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మార్గంలో అందరూ పయనించి ప్రజలకు సేవ చేయాలని ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. ట్రస్టుద్వారా పేదలకు ఉచిత రేషన్ సరుకులు, దుస్తులు అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. వందల మందికి మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఎ.రమణమ్మ, నక్క రాజు, జి.త్రిమూర్తులు, లక్కోజు పవన్ సాయి, కామాక్షి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## పశువుల అక్రమ రవాణాపై నిఘా పెట్టాలి: ఆర్డీవో రామ్మోహనరావు



**బొబ్బిలి ఏప్రిల్ 24: మేజర్ న్యూస్:** బొబ్బిలి రెవెన్యూ డివిజన్ పరిధిలో పశువుల అక్రమ రవాణా జోరుగా సాగుతున్నందున అధికారులు వాటిపై నిఘా పెట్టి కేసులు నమోదు చేయాలని బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి జె. వెంకట సత్య సాయి రామ్మోహన్ రావు అన్నారు. ఈ మేరకు గురువారం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన డివిజనల్ జంతు సంక్షేమ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దత్తిరాజేరు మండలం జంతువులు మరియు పశువుల సంతల్లో పశువులను హింసాత్మకంగా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సంతకు లైసెన్స్ లేకపోయిన అక్రమంగా ప్రతిరోజూ సంత నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. దేవాలయాలకు మూడు వందల మీటర్ల వరకు ఎటువంటి జంతుబలులు జరగకుండా చూడాలని దాడితల్లి గుడి వద్ద జంతు బలులు జరగకుండా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. చిన్నతనం నుండి విద్యార్థుల్లో జంతువుల పట్ల జాలి, దయ, ప్రేమ కలిగించటానికి పాఠశాలల్లో కైండ్ నెస్ క్లబ్ లు ఏర్పాటు చేయాలన్నారు. డివిజనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జి.భవ్య రెడ్డి మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టామని పెదమనాపురం పశువుల సంతకు పార్వతీపురం నుండి, ఒరిస్సా నుండి పి.కోనవలస మీదుగా పశువులు అక్రమంగా ప్రవేశించకుండా చర్యలు చేపడతాం అన్నారు. పెదమానాపురం సంతపై ప్రత్యేక దృష్టి పెట్టి గోవుల తరలింపును అడ్డుకుంటాం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ గోసంరక్షణ సమైఖ్య రాష్ట్ర అధ్యక్షులు "జీవబంధు" లోగిశ రామకృష్ణ మాట్లాడుతూ బొబ్బిలి డివిజన్ లో పశువుల అక్రమ రవాణా జోరుగా సాగుతుందని దీనిని అరికట్టేందుకు అధికారులు కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయాలని కోరారు. పట్టుకున్న పశువులను సంరక్షించేందుకు వీలుగా గోశాలలో పెట్టడానికి స్థలం మంజూరు చేయాలని ఆర్. డి. ఓ ను కోరారు.

పెదమానాపురం సంత నుండి ప్రతి రోజు రాత్రి పగలు తేడా లేకుండా పశువులను మాంసం కంపెనీలకు తరలిస్తున్న అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ లోనూ నెలకు కనీసం నాలుగు కేసులు నమోదు చేసేటట్లుగా అధికారులకు ఆదేశాలు జారీచేయాలి అన్నారు. డివిజనల్ జంతు సంక్షేమ కమిటీ సభ్యులను నూతనంగా చేర్చుకొనుటకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గోమాత గో సంరక్షణ వారు రూపొందించిన చిత్రపటంతో కూడిన క్యాలండర్లను ఆర్.డి.ఓ. రామ్మోహన్ రావు, డి.ఎస్. పి.భవ్య రెడ్డి కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బొబ్బిలి ఇంచార్జీ డిప్యూటీ డైరెక్టర్ ఎల్. విష్ణు, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎ. లావణ్య, బొబ్బిలి మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఉప్పాడ సర్వేశ్వరరావు, బొబ్బిలి మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్. వి. ఎ రావు, దత్తిరాజేరు మండల పంచాయతీ విస్తరణ అధికారి వాణిశ్రీ గోసంరక్షణ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.వి. ఆర్.సత్యనారాయణ,జిల్లా గోసంరక్షణ సమాఖ్య అధ్యక్షురాలు చింతలపూడి రూపవతి, మహిళ అధ్యక్షురాలు వి.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ చట్టం పల్లెల అభివృద్ధికి నాంది: ఎంపీపీ కళ్యాణి



**పూసపాటిరేగ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:** పంచాయతీరాజ్ చట్టము దిశ దశలను పూర్తిగా మార్చి వేసిందని ఎంపీపీ మహంతి కళ్యాణి అన్నారు. పంచాయతీరాజ్ జాతీయ దినోత్సవం సందర్భంగా పూసపాటిరేగ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మహంతి కళ్యాణి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని అధికారులుగురువారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎంపీపీ కళ్యాణి మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టం ద్వారా పల్లెలు అభివృద్ధికి నాంది పలికాయని అన్నారు. మండల పరిషత్ తో పాటు జిల్లా పరిషత్ ద్వారా మారుమూల గ్రామాలను సైతం నిధులను అందించడం ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీపీ గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో ప్రతి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. మండల పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ గతంలో పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు అందేవి కావని, పంచాయతీరాజ్ సవరణ చట్టం ద్వారా నిధులు నేరుగా కేంద్రం నుంచి పంచాయతీలకు బదలాయించడంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలను సమకూరుస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పంచాయతీరాజ్ మూడు అంచల వ్యవస్థ ద్వారా గ్రామాలకు ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న విషయాన్ని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం కందివలస, కుమిలి, కోనాడ ఎంపీటీసీలు చాపల సత్తిబాబు, నున్నాన అరుణ కుమారి, దారపు అప్పల నరసమ్మ లను ఎంపీపీ కళ్యాణి అధికారులతో కలిసి సత్కరించి గా, ఎంపీపీ కళ్యాణి ను అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వై శ్రీనివాస నాయుడు, తాసిల్దార్ గోవింద, వైస్ ఎంపీపీ చంటి రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సూర్య






## ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వ ఆమోదం హర్షణీయం



ఆమదాలవలస, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్

ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలపడం ఎంతో హర్షణీయమని నాయకులు లోపింటి నారాయణ రావు అన్నారు. ఆమదాలవలస పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గురువారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సీఎం చంద్రబాబు నాయుడు, మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 1995 నుంచి 2025 వరకు వర్గీకరణ ఉద్యమానికి సహాయ సహకారాలు చంద్రబాబునాయుడు అందించారన్నారు. గతంలో 2000 సంవత్సరంలో వర్గీకరణ చేసారని, దానివలన మాదిగలు చాలా లాభపడ్డారని, మందకృష్ణ మాదిగ యం ఆర్ పి యస్ పోరాటాన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు విస్తృత పరిచారన్నారు. కీలకమైన దశలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమ లక్ష్యాన్ని, వెనుకబడిన కులాలకు కూడా అందాలనే సంకల్పంతో సుప్రీమ్ కోర్ట్ లో ఏడు మంది సభ్యుల ధర్మాసనాన్ని వేసి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేటట్లు సహకరించిన నరేంద్రమోదీకి తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పందించి వర్గీకరణలు అమలుపరుస్తున్నందులకు, నాయకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామాల్లో నియోజకవర్గంలో సంబరాలు చేస్తున్నట్లు తెలియజేశారు.

## మంత్రిని కలిసిన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గొద్దు భాగ్యలక్ష్మి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: ఇటీవల శ్రీకాకుళం జిల్లా జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులైన గొద్దు భాగ్యలక్ష్మి గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో కలిసి ధన్యవాదములు తెలియజేసారు. ఆమెతో పాటు టెక్కలి అసెంబ్లీ ఇంచార్జి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అట్టాడ రవిబాబ్జి ,టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ,ఎస్టి మోర్చా జిల్లాఅధ్యక్షులు జన్ని పరమేశ్వర్, కోటబొమ్మాళి మండల అధ్యక్షులు మెట్ట తిరుమలరావు, యువ మోర్చా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు. రెడ్డి సూర్య ప్రసాద్ నాయుడు మంత్రి ని కలిశారు.

## మండల పరిషత్ లో పంచాయితీ రాజ్ దినోత్సవం



కొత్తూరు ఏప్రిల్ 24(మేజర్ న్యూస్) పంచాయతీ రాజ్ దినోత్సవం సం దర్భంగా స్థానిక యం పిడిఓ కార్యాలయంలో గురువారం మండల పరిషత్ పాలకవర్గాన్ని మండల పరిషత్ అధికార్లు సన్మానించారు. సమావేశం ప్రారంభించిన తర్వాత పహల్గమా ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి సంతాప సూచకం గా రెండు నిముషాలు మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపా ధ్యక్షులు ,దేశం నేత లోతుగెడ్డ తులసీవర ప్రసాదరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ద్వారా ప్రజల కు స్వపరిపాలన అందించేందుకు 73, 74 రాజ్యాంగ సవరణలు ద్వారా సర్పంచ్ లకు హక్కు కల్పించారని అన్నారు. ఈ అవకాశం సర్పంచ్ లు, ఎంపిటిసిలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల చేత ఎన్నుకోబడిన యం పి లు, ఎమ్మెల్యే లకు చెక్ పవర్ అధికారం లేదని ఒక్క సర్పంచ్ లకు మాత్రమే కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రం, కేంద్రం లో చట్టాలు రూపొందించే అధికారం కల్పించడం అన్నారు.ఈ చట్ అమలు చేసేది గ్రామస్థాయి లో వాటిని స్థానిక సంస్థల ద్వారా అమలు చేయాలన్న అధికారం స్థానిక సంస్థల ద్వారా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు మాత్రమే ఉంటుందని అన్నారు. గ్రామాల్లో వీధి లైట్లు, మంచినీరు సౌకర్యం, పారిశుధ్యం, రోడ్లు, మురుగు కాలువలు, విద్య వైద్యం తదితర మౌలిక వసతులు కల్పించే అధికారం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు మాత్రమే ఉంటుందని అన్నారు. 2010 లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఈ రోజు ను పంచాయతీ రాజ్ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణం చారని అన్నారు. గ్రామాల్లో పంచాయతీ రాజ్ విసిష్టత వివరించారు. సమావేశాంతరం ఎంపిటిసిలు, యంపిపి, వైస్ యంపిపి లను అధికార్లు దుస్సాలువలు కప్పి సన్మానించారు కార్యక్రమం లో యంపిపి సవర సావిత్రి, ఉపాధ్యక్షులు యల్ తులసీ వర ప్రసాదరావు మెండ సుమతి , సీనియర్ నాయకులు గురండి యంపిటిసి ఆగతముడి బైరాగి నాయుడు, యంపిడీ ఓ నీరజ, కార్యాలయం సూపరెండెంట్ బి వి యస్ ప్రసాదరావు (రాంబాబు )ఇ ఓ పి ఆర్ డీ వసంత కుమారి, పలువురు ఎంపిటిసిలు, అధికార్లు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒరా మోటార్స్ త్రీ వీలర్ షోరూము ప్రారంభం



శ్రీకాకుళం- శ్రీకాకుళంలో జిల్లాలో ఒరా మోటార్స్ తన తాజా త్రీ వీలర్ షోరూమ్ ను ఏర్పాటు చేసింది. పెదపాడు పద్మావతి కళ్యాణ మండపము వద్ద ఏర్పాటుచేసిన ఈ నూతన ఒరా షో రూమ్ ను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా వాసులకు అన్ని రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉండేలాగా స్థానికంగా అమ్మకాలు జరగడం శుభ పరిణామం అన్నారు. ఈ తరహా సంస్థలు జిల్లాలో మరిన్ని ఏర్పాటు అయితే కొద్దిపాటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్థానిక యువతకు లభిస్తాయి అన్నారు. ఒరా మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి కృష్ణకాంత్ మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటాఒరా మోటార్స్ ను విస్తరించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. విశాఖపట్నం, విజయనగరం జిల్లాలలో షోరూములు ఏర్పాటు చేసి, అవి విజయవంతం కావడంతో శ్రీకాకుళంలో కూడా షోరూమ్ ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. షోరూమ్ లో ఒరా మోటార్స్ ఎప్ డివిక్స్ క్లాసిక్ ప్యాసింజర్, ఎఫ్ ఎల్డీవిక్స్ కార్గో (లగేజ్)ఎఫ్ ఎల్డీవిక్స్ ప్లస్ క్లాసిక్ కార్గో (లగేజ్) వాహనాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ జోనల్ హెడ్ మహేష్ తివారీ, సర్వీస్ విభాగ్ హెడ్ జె. వెంకటేశ్వరరావు ఉన్నారు. ఒరా మోటార్స్ లిమిటెడ్ డైరెక్టర్ అడుసుమల్లి జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ పంచాయతీ దినోత్సవం



రణస్థలం, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్: రణస్థలం మండలం రణస్థలం గ్రామం లో అంతర్జాతీయ పంచాయతీ దినోత్సవము సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం పంచాయతీ సర్పంచ్ పిన్నింటి వెంకట బానోజి నాయుడు ప్రముఖులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చంద్రశేఖర్ , ఎక్స్ సర్పంచ్ మహాదాసు రమణయ్య , కరిమజ్జి చంద్రినాయుడు , కేలం వెంకటరమణ , కరిమజ్జి గోవిందరావు , అప్పారావు , సీతారాం ,శంకర్ , సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతో యువతకు భవిష్యత్

**-టీ 20 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్**



ఆమదాలవలస, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ క్రీడలతో యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీ-20 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో యువతను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలు ప్రారంభించడంపై నిర్వాహకులను అభినందించారు. క్రీడలకు ఆమదాలవలస నియోజకవర్గం పుట్టినిల్లని, ఎంతోమంది క్రీడాకారులు ఈ మైదానం నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించేందుకు తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు క్రీడారంగం ద్వారా మూడు శాతం వరకు రిజర్వేషన్ అమలు చేసినట్లు తెలిపారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ ను మరింత బలోపేతం చేస్తూ, క్రీడాకారులను మరింతగా ప్రోత్సహిస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసు కుంటూ పోటీలను ప్రారంభించారు. క్రికెట్ పోటీలు ప్రారంభంలో భాగంగా ఎమ్మెల్యే కాసేపు బ్యాట్ పట్టుకుని క్రికెట్ ఆడుతూ సందడి చేశారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదం చేతా యని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతంగా జీవించేందుకు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహకులు తమ్మినేని విద్యాసాగర్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలమురళీకృష్ణ, సెక్రెటరీ హసన్ రాజా, కౌన్సిలర్ రవికుమార్, ట్రెజరర్ సైలని, స్పెషల్ బ్రాంచ్ విశాఖపట్నం సీఐ ఇలియాస్ మహమ్మద్, సీనియర్ క్రికెటర్ రాధాకృష్ణ, పట్టణ టిడిపి అధ్యక్షులు మురళీరావు, మండల టిడిపి అధ్యక్షులు నూక రాజు, నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టిడిపి నాయకులు బోర గోవిందరావు, కిల్లి మార్కండేశ్వరరావు, బోయిన సునీత, నాగళ్ళ మురళి, తోట రాము, బోనెల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య చరిత్ర లో పంచాయతీలే ముఖ్యం.

నందిగాం: సూర్య: ఏప్రియల్ 23: మేజర్ న్యూస్ ప్రజాస్వామ్య చరిత్రలో పంచాయతీలకి ఒక ప్రత్యేక స్థానం ఉంది.. గ్రామ పంచాయితీ సక్రమ నిర్వహణ దేశానికే ప్రగతి మరియు అభివృద్ధికి సూచిక అని జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ జాతీ య పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పై వ్యాఖ్యలు చేశారు.

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



**గరుగుబిల్లి,ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:** పంచాయతీరాజ్ దినోత్సవంను గురువారం మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయం అధికారులు ఘనంగా నిర్వహించారు.ఈమేరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో మండల పరిషత్ అభి వృద్ధి అధికారి జి పైడితల్లి, ఎంపీడీవో కార్యాలయం ఏవో నాలి అర్జునరావు తదితరులు మహాత్మాగాంధీ చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం అనే భావ నను కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఈమేరకు పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల స్వపరి పాలనను పటిష్టం చేయాలని మహాత్మాగాంధీ కోరుకున్నారని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామీణ ప్రాంతాలలో స్థానిక పాలన ను పటిష్టం చేయడానికి సహాయ పడుతుందన్నారు.ఈమేరకు1992లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాం గ బద్ధమైన గుర్తింపు లభించింద న్నారు.ఈసవరణ ద్వారా పంచా యతీలకు స్వతంత్ర అధికారాలు మరియు బాధ్యతలు కల్పించబడ్డా యని ఎంపీడీవో పైడితల్లి పేర్కొ న్నారు.ఎంపీడీవో కార్యాలయం ఏవో నాలి అర్జునరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24వ తేదీన పంచాయతీరాజ్ దినోత్సవంను నిర్వహించు కోవడం జరుగుతుంద న్నారు.పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో పైడితల్లితో పాటు, టైపిస్టు బెంకిలి శ్రీనువాస రావు,గుంట్రెడ్డి కృష్ణప్రసాద్, అలజంగి శ్రీకాంత్, జి దిలీప్, తదితర ఉద్యోగు లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాల య సిబ్బంది రామిశెట్టి నిర్మల, డాకోజు సూర్యప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## రోహిత్‌కు సత్కారం



**పాలకొండ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:** మండలం అర్దాలి గ్రామం పొగిరి వెంకటరమణ కుమారుడు పొగిరి రోహిత్ జేఈఈ మెయిన్స్ అల్ ఇండియా ర్యాంక్ 903 వచ్చినందుకు పాలకొండ నియోజకవర్గం నిమ్మక జయక్రిష్ణ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు ,ఎంపీపీ ప్రతినిధి బొమ్మాళి సుధాకర్ ,వైస్ ఎంపీపీ వాకముడి అనిల్ ,వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షుడు ఉదయాన ఉదయ్ భాస్కర్ ,మాచర్ల అనిల్ పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టుకున్న ఎస్సై లోకేష్ కుమార్.!



**వెంరకవుుడిదాం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:** అక్రమంగా మద్యం అమ్ముతున్నారనే సమాచారం రావడంతో బుదరాయవలస ఎస్ఐ జె .లోకేష్ కుమార్ వారి సిబ్బంది తో దాడి చేసి అక్రమంగా మద్యం అమ్ముతున్న ఎం. రావివలస గ్రామానికి చెందిన వూన. కిరణ్ కుమార్ అనే వ్యక్తి వద్ద 6 హాఫ్ మద్యం బాటిల్స్ ను, 4 బీర్ బాటిల్స్ ను స్వాదీనం చేసుకున్నారు. మొత్తంగా 10 బాటిల్స్ ను సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లోకేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు

## బాధిత కుటుంబాలకు భారీ ఆర్థిక సాయం

### తండ్రి లక్ష్మణరావుతో కలిసి నగదు సామాగ్రిని అందజేసిన చైతన్య



**పూసపాటిరేగ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:** బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని బొత్స యువ నాయకుడు చైతన్య నిలువనా నీడలేని, నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను పరామర్శించి, వారిలో వతింట ధైర్యాన్ని నింపారు. మండలంలోని పతివాడ పంచాయతీ కామునాయుడుపేట గ్రామంలో తండ్రి బొత్స లక్ష్మణరావు తో కలిసి చైతన్య గురువారం పరామర్శించారు. ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితు కుటుంబాలను కలిసి జరిగిన నష్టం పై ఆరా తీశారు. అనంతరం బొత్స చైతన్య తండ్రి లక్ష్మణరావు తో కలిసి భారీ ఎత్తున ఆర్థిక సాయం చేశారు. వివాహానికని దాచుకున్న 5 లక్షలు నగదు అగ్ని ప్రమాదంలో కాళీ బూడిద అవగా, ఆ కుటుంబానికి రూ. 75000 నగదు తో పాటు బియ్యం ప్యాకెట్టు, నిత్యవసర వస్తువులను లక్ష్మణరావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తో కలిసి చైతన్య అందజేశారు. అలాగే మిగిలిన 5 బాధిత కుటుంబాలకు కూడా ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున నగదు తో పాటు బియ్యం ప్యాకెట్లు నిత్యవసర వస్తువులను చైతన్య బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పతివాడ, కొప్పెర్ల సర్పంచులు పైడి రాము, సత్తిబాబు, మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## డోకిశీల గ్రామంలోజీడిపిక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం



**పార్వతీపురం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం డోకిశీల గ్రామంలో గాంధీజీ వన్ ధన్ వికాస్ కేంద్రంలో గురువారం జీడిపిక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో ఉపాధి పథకాలను ప్రవేశ పెడుతున్నారన్నారు. ఇందుకోసం ప్రజలు కూడా ఒక అడుగు ముందుకేసి పథకాలను సధ్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి చేయూతనివ్వాలన్నారు. ఇక్కడ ప్రారంభించిన జీడి పిక్కల కొనుగోలు కేంద్రానికి చుట్టుపక్కల మండలాలు వారు పండించిన ఉత్పత్తులను వచ్చి సహకరించాలన్నారు. మార్కెట్ యార్డులోనే ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని ఇప్పటికే ఐటీడీఏ పీఓ దృష్టికి ఈ విషయం తీసుకువెళ్ళామన్నారు. గతంలో వంటటింటికే పరిమితమైన మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే అభివృద్ధి చెందేరు అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి, మహిళా సంఘాల బలోపేతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో పాటుపడుతున్నారన్నారు. ఆయన కృషితోనే మహిళలంతా పొదుపు చేస్తూ ప్రస్తుతం ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ధాన్యం పంట తర్వాత ఈ ప్రాంతంలో గిరిజనులు, రైతులు అధికంగా జీడిపిక్కలు పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారని, ఈ పంటను నాణ్యత గా పండిస్తే వ్యాపారులే మీ చెంతకు వచ్చి కొనుగోలు చేస్తారన్నారు. అలాకాకపోయినా ఈ కేంద్రానికి రైతులు, గిరిజనులు ఉత్పత్తులు తీసుకువచ్చిననూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేలా తాను కృషి చేస్తామన్నారు. అనంతరం గిరిజనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి, అధికారులు, టిడిపి నాయకులు గొట్టపు వెంకట్ నాయుడు, బోను చంద్రమౌళి,నీలాపు చంటి, నీలాపు కొండలరావు, వడ్డి చంటి, శ్రీధరపు రాజు వెంపటాపు,సాంబమూర్తి బొమ్మి గౌర్నాయుడు, దుంబారు రవి,బలుసు నాగేశ్వరావు పాల్గొన్నారు.

## ఇక నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి

### ఏ పార్టీ నుంచి అయినా తనయుడు చైతన్య పోటీ చేసేందుకు సన్నద్ధం

### పతివాడలో నాయకుల సమక్షంలో బొత్స లక్ష్మణరావు ప్రకటన



**పూసపాటిరేగ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:** వైకాపా నేత, మాజీ మంత్రి సత్యనారాయణ సోదరుడు బొత్స లక్ష్మణరావు రాజకీయాలపై తన మనసులో మాటను బయటపెట్టారు. పూసపాటిరేగ మండలంలోని కామునాయుడుపేట గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులను తనయుడు చైతన్యతో కలిసి పరామర్శించిన లక్ష్మణరావు ప్రత్యక్ష రాజకీయాల ఆరంగేట్రం పై పెదవి విప్పారు. ఇప్పటివరకు పరోక్ష రాజకీయాల్లోనే ప్రజలు వివిధ పార్టీల నాయకులతో మమేకం అయ్యానని, 2029 ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం జరుగుతుందని పలు పార్టీల నాయకుల సమక్షంలో ప్రకటించారు. అయితే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తన తనయుడు చైతన్యను పోటీ చేయించడం జరుగుతుందని లక్ష్మణరావు స్పష్టం చేశారు. ప్రధాన పార్టీల్లో ఏ పార్టీ నుంచైనా బీఫారం పొంది చైతన్య ఎమ్మెల్యేగా పోటీ చేయడం ఖాయమంటూ డంకాపదంగా తెలిపారు. తాను ప్రజలు, నాయకులతో మమేకమవుతూనే ఉంటానని, తనయుడు చైతన్యను మాత్రం ప్రత్యక్ష రాజకీయాల్లో దింపి ఎమ్మెల్యే చేయడమే తన లక్ష్యం అంటూ స్పష్టం చేశారు. గతంలో కూడా లక్ష్మణరావు జనసేన పార్టీలో చేరుతారంటూ ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. కానీ లక్ష్మణరావు జనసేన పార్టీలో చేరకపోవడంతో ఆయన అభిమానులు, వివిధ పార్టీ నాయకులకు నిరాశపర్చాయి. తాజాగా లక్ష్మణరావు తన తనయుడు చైతన్యను ఏ పార్టీ నుంచి అయిన బి ఫారం తో ఎమ్మెల్యే కు పోటీ చేస్తారని ప్రకటించడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. మరొకరికి గాయాలు..



**సీతానగరం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:** మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చల్లగా మరొకరికి గాయాలు తగిలిన సంఘటన చోటు చేసు కుంది. సీతానగరం ఎస్సై ఎం రాజేష్ అందించిన వివరాలు ప్రకారం బొబ్బిలికి చెందిన పట్నాయకులు అనిల్ కుమార్ అతని భార్య శ్రీదేవి(38) భార్య భర్తలు ఇద్దరూ బొబ్బిలి నుంచి సీతానగరం ఆలయానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద వెనక నుండి వస్తున్న బుల్లోరా వ్యాన్ ఢీ కొట్టడంతో గాయాలైన ఇరువురుని బొబ్బిలి ప్రభుత్వ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించగా గాయాలు తగిలిన అనిల్ కుమార్ చికిత్స అందిస్తుండగా మార్గమధ్యలో శ్రీదేవి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని . అనిల్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఉత్తమ ఎంపీడీఓగా రామకృష్ణరాజుకు ప్రశంసా పత్రం



**నెల్లిమర్ల, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:** ఎంపీడీఓగా కె రామకృష్ణ రాజు ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా రామకృష్ణ రాజు గురువారం జిల్లాపరిషత్ కార్యాలయంలో చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. మండలంలో మంచిసేవలు అందించినందుకు ఈయనకి ఉత్తమ ఎంపీడీఓగా ఎంపిక చేశారు. రామకృష్ణ రాజుని ఎంపీపీ అంబళ్ల సుధారాణి, అధికారులు అభినందించారు.

# ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో నీరు-నీడ నిల్

- విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధి సిబ్బంది
- పట్టించుకోని ప్రోగ్రాం అధికారి (ఎంపీడీవో)
- కనీస సౌకర్యాలు కల్పించాలన్న బాధ్యతను విస్మరించిన ఉపాధి సిబ్బంది



**గరుగుబిల్లి ,ఏప్రిల్ 24 ,మేజర్ న్యూస్:** రోజురోజుకు ఎండల తీవ్రత ఎక్కువ అవుతున్న నేపథ్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలన్న బాధ్య తను ఉపాధి హామీ పథకం అధి కారులు విస్మరించారు.పనులు జరుగుతున్న ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేనప్పటికీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును పర్యవేక్షిస్తున్న మండల ప్రోగ్రాం అధికారి (ఎంపీ డీవో)తో పాటు, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి (ఏపిఓ) తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమ య్యారన్న విమర్శలు వినబడుతు న్నాయి.ఉన్నతాధికారుల ఒత్తిడితో ఏదో పనులు పర్యవేక్షించామా లేదా అన్న చందంగా ప్రోగ్రామ్ అధికారితో పాటు అసిస్టెంట్ ప్రోగ్రామ్ అధికారి వ్యవహరిస్తున్నారు తప్ప అక్కడ సౌకర్యాలు ఉన్నాయా లేదా అనే విషయంను పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయ తీల్లో ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్నాయి.పనులు జరిగే ప్రదేశంలో త్రాగునీటి సౌకర్యం ఏర్పా టు చేయడంతో పాటు ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులు ఎండ సమయంలో కొద్ది సేపు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా టెంటులను నీడ నిమిత్తం ఏర్పాటు చేయాల్సి ఉంది. మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీల్లో ఎక్కడ కనీస సౌకర్యాలు కల్పించాలన్న బాధ్యతను ఉపాధి హామీ పథకం అధికారులు విస్మరించారు. ఇప్పటి కైనా జిల్లా అధికారులు పట్టించుకుని ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించేలా తగు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## 50 శాతం సబ్సిడీ మీద సమీకృత పశువుల దాణా లభ్యం వెటర్నరీ డాక్టర్ గాయత్రీ



**లక్కవరపుకోట ,ఏప్రిల్ 24 ,మేజర్ న్యూస్:** మండల ములోని పాడి రైతు లకు 50% సబ్సిడీ మీద సమీ కృత దాణా పంపిణీ చేయు టకు కేంద్ర ప్రభుత్వము మార్గదర్శకాలు సూచించింది అని ఎల్ కోట వెటర్నరీ డాక్టర్ కె గాయత్రీ తెలిపారు గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ భారత్ పశుధన్ యాప్ లో రైతు పేరు నమోదు అయి.పశువులకు టీకాలు వేసి వున్నవారికి అలాగే కేవలం తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు మాత్రమే. ప్రారంభంగా ఒక్క రైతుకి ఒక్క బ్యాగ్ మాత్రమే ఇవ్వడం జరుగుతుంది అన్నారు దీనికి గాను మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రంలో పాడి రైతులు పేర్లు నమోదు చేసుకొని ఉండవలెను అని వీరిలో ఎస్ సి ఎస్ టి నిష్పత్తి ప ఆధారంగా రైతు సేవా కేంద్రంలో పశువుల దాణా కేటాయింపులు వుంటాయని 50 కేజీల దాణా సంచి పూర్తి ధర :- రూ 1110/- ప్రభుత్వ సబ్సిడీ పోను : - రూ 555/- రైతు చెల్లించవలసిన ధర :-రూ 555/- మాత్రమే ఉంటుంది అన్నారు సమీకృత దాణా కావలసిన రైతులు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రంలో గాని, మీ పశు వైద్యాధికారి ని గాని సంప్రదించాలన్నారు.

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



**సీతానగరం,ఏప్రిల్ 24,మేజర్ న్యూస్:** పంచాయతీరాజ్ దినోత్సవంను గురువారం మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయం అధికారులు ఘనంగా నిర్వహించారు.ఈమేరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో మండల పరిషత్ అభి వృద్ధి అధికారి పి త్రివిక్రమరావు, ఈవోపీఆర్డి వర్మ ఎంఈఓ సూర్యదేవుడు ఏవో ఎమ్మెల్యే ప్రసాద్ తదితరులు మహాత్మాగాంధీ చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం అనే భావ నను కలిగి ఉన్నారని . పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల స్వపరి పాలనను పటిష్టం చేయాలని మహాత్మాగాంధీ కోరుకున్నారని పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామీణ ప్రాంతాలలో స్థానిక పాలన ను పటిష్టం చేయడానికి సహాయ పడుతుందన్నారు.1992లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాం గ బద్ధమైన గుర్తింపు లభించింద న్నారు.ఈసవరణ ద్వారా పంచా యతీలకు స్వతంత్ర అధికారాలు మరియు బాధ్యతలు కల్పించబడ్డా యని . ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24వ తేదీన పంచాయతీరాజ్ దినోత్సవంను నిర్వహించు కోవడం జరుగుతుంద న్నారు.పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పలువురు ఎంపీటీసీలకు పలువురు పంచాయతీరాజ్ ఉద్యోగస్తులకు శాలువా కప్పి పుష్పగుచ్చం మూలను ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాబ్జి బలగ శ్రీరాములు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక శిబిరం



**బొబ్బిలి ఏప్రిల్ 24: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణంలో స్థానిక వాసు జూనియర్ కాలేజి లో జన విజ్ఞాన వేదిక మరియు గ్రీన్ బెల్ట్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక శిక్షణ శిబిరం ప్రారంభం అయింది.ఈ కార్యక్రమం గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు రమణ మూర్తి గారి అధ్యక్షతన ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా బొబ్బిలి ఎంఇఓ వాసు, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పి.సత్యంనాయుడు,గాదెలవలస ప్రధానోపాధ్యాయులు శంకరరావు,పెంట రమణ, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు విజయగౌరి పాల్గొని మాట్లాడారు. ప్రతి రోజు ఈకార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ లు గా శంబంగి శ్రీనివాస్,ఆనెం శ్రీనివాస్, ప్రవీణ మేడంప్రమీల మేడం,పి.సత్యన్నారాయణ, మల్లేశ్వరరావు,శశిభూషణ్, బ్రహ్మాజీ, రమణమూర్తి, స్వామి నాయుడు, గౌరు నాయుడు,నాగూరు రమేష్,పీతల శ్రీనివాస్ లు వ్యవహరిస్తారని నిర్వాహకులు సత్యం నాయుడు,రమణమూర్తి లు తెలియచేసారు.

## ఉగ్రవాదులు దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి




**బొబ్బిలి, ఏప్రిల్ 24: మేజర్ న్యూస్:** జమ్మూకాశ్మీర్ లో ఉగ్రవా దులు దాడిని ఖండిస్తూ రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ మేరకు ఉగ్రవాదం నశించాలి, మత సామరస్యాన్ని కాపాడాలని రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు విజయగౌరి, శంకరరావు, ఇంతియాజ్ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శంకర్రావు, ఉపాధ్యాయులు బి. శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

(8వ పేజీ తరువాయి)

# జిల్లాలోని గ్రామాల్లో సందుసందుకి మద్యం బెల్టు షాపులు

దొరుకుతోంది. కొత్త మద్యం పాలసీ వచ్చి షాపులు ఏర్పాటు చేసిన వెంటనే అనేక మండలాల్లో దాదాపు ప్రతి గ్రామంలో బెల్ట్ దుకాణాల లిక్కర్ వ్యాపారం మూడు క్వాటర్లు.. ఆరు ఫుల్లులు అన్నట్లు దర్జాగా కొనసాగుతోంది. పలుచోట్ల గ్రామాల్లోని కిరాణా కొట్లు, టిఫిన్ కొట్లు తదితర మినీ వైన్ షాపులను తలపిస్తుండగా కొన్నిచోట్లయితే ఏకంగా ఇళ్లల్లోనే బెల్ట్ దుకాణాలు పెట్టేసి లిక్కర్ అమ్మకాలు యదేచ్ఛగా సాగిస్తున్నారు. ఉదయం టీ తాగే దగ్గరి నుంచి అర్ధరాత్రి వరకు లిక్కర్ లవర్స్ కి జోరుగా మందు అమ్మకాలు సాగిస్తూ బెల్ట్ షాప్స్ ని నిర్వహిస్తున్నారు. పేరుకే బెల్ట్ షాపులు.. కానీ బార్ షాపులను తలపిస్తున్నాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అక్కడి స్థానికులు. బార్ తరహాలో కొన్ని మద్యం షాపులు, బెల్ట్ షాప్ ల వద్ద సిట్టింగ్ లు ఏర్పాటు చేసి కావాల్సిన స్టఫ్ ని తయారుచేసి ఇస్తునట్లు తెలిసింది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా బెల్ట్ షాపులు నిర్వహించడం కొందరి ఎత్తయితే లిక్కర్ని గ్రామాల్లోని ఇళ్లకు హెరీమ్ డెలివరీ, సిట్టింగ్ ప్లేసులకు డెలివరీ చేయడం ఇంకొంతమందికి పరపాటిగా మారిందంటున్నారు. పలు గ్రామాల్లో నడుస్తున్న బెల్ట్ దుకాణాలకు కొంతమంది ప్రముఖుల అండదండలు ఉన్నట్లు ఆరోపణలు గుప్పుమంటు న్నాయి. అందుకే పార్వతీపురం లోనే సుమారు 100 వరకు బెల్ట్ షాపులు విచ్చలవిడిగా, అనధికారికంగా నడుస్తున్నట్లు తెలిసింది. పోలీస్,ఎక్సైజ్ స్టేషన్లకు కూతవేటు దూరంలో వున్న సంబంధిత అధికారులు బెల్ట్ నిర్వాహకుల వైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదు. పార్వతీపురం జిల్లా లో సందు సందుకి మందు విషయంలో అధికారులపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ బెల్ట్ షాపుల నిర్మాణపై పట్టణం లో ఉన్న అధికార పార్టీ నేతలపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. పార్వతీపురం జిల్లా లో సుమారు 100కు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయంటే ఇక్కడ మద్యం వ్యాపారం ఎట్లా సాగుతుందో చూడొచ్చు. పార్వతీపురం నియోజకవర్గంలోని అన్ని మద్యం షాపుల పరిధిలోని గ్రామాల్లో యాభైకి పైగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు 'నేటి దినపత్రిక సూర్య' దృష్టికి వచ్చింది. పార్వతీపురం, సాలూరు, పాలకొండ, కురుపాం లోలవున్న వైన్ షాపుల నిర్వాహకుల నుంచి గ్రామాల్లో బెల్టు షాపుల దందా చేస్తున్న నిర్వాహకులకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఉండడంతోనే అన్ని బెల్ట్ దుకాణాలు పల్లెల్లో వెలిశాయని చెప్తున్నారు మందుబాబులు. ఒక్కో లిక్కర్ బాటిల్ పై రూ.50 అదనంగా, బీర్ బాటిల్ పై రూ.75 వరకు అదనంగా పెంచి అమ్మకాలు జరుపుతూ తాగినోడికి తగినంత.. ఊగి నోళ్ళకి ఊగినంత కిక్ ని లిక్కర్ బాబులకు బెల్ట్ షాపుల నిర్వాహకులు ఇస్తున్నారు. కొన్ని బెల్ట్ షాపుల నిర్వహణలో మహిళలు కూడా ఉండడం విశేషం. ప్రస్తుతం గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ అధికారపార్టీ కూటమినేతలపై పడే అవకాశాలు ఉన్నాయని పలువురు చెప్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్టు దుకాణాలు మద్యం షాపులపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

**వివరణ** :ఎక్స్ఛేంజి సి ఐ సురేష్ సెలవులో ఉండంతో ఫోన్ కు అందుబాటులో లేకపోవడం తో ఎస్ ఐ నాగేశ్వరావు ను వివరణ కోరగా బెల్ట్ షాప్ నిర్వాహకులు పై నా ఎన్ని కేసులు పెట్టిన మార్పు రావడం లేదన్నారు. బెల్ట్ షాప్ లపై చర్యలు తీసుకుంటామన్నారు.

## పోటీ పరీక్షలకు ఏపీ ఇనిస్టిట్యూట్ సేవలు అమోఘం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:** లాభాపేక్ష లేకుండా, తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసే ఏపీ ఇనిస్ట్యూట్ సేవలు అమోఘమని ఎస్సై దుర్గాప్రసాద్ ప్రశం సిం చారు. పూసపాటిరేగలో ఉన్న ఏపీ ఇనిస్ట్యూట్ ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి ఎస్సై దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తీర ప్రాంత మండలమైన పూసపాటిరేగలో విద్యార్థుల్లో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన కోచింగ్ సెంటర్లు లేక ఇబ్బందులు పడే వారిని వీటిని అన్నింటినీ దృష్టిలో ఉంచుకొని అట్టాడ అప్పలనాయుడు రెండేళ్ల కింద ఇనిస్ట్యూట్ ను స్థాపించడం , ఇనిస్ట్యూట్ ద్వారా సేవాభావంతో తక్కువ రుసుముతో పోటీ పరీక్షలకు విద్యార్థులను చేర్చుకొని వారిలో ఉన్న ప్రతిభను పోటీ పరీక్షల ద్వారా వెలికి తీయడం అభినందనీయం అన్నారు. ఇదే స్ఫూర్తితో ఇనిస్ట్యూట్ మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఇటీవల నవోదయ పరీక్షల్లో విజయం సాధించిన ఐదుగురు విద్యార్థులను ఎస్సై దుర్గాప్రసాద్ చేతుల మీదుగా సత్కరించారు.

## గ్రామ సచివాలయాల్లో పౌర సేవలు శూన్యం




**సీతానగరం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:** మండలంలో పెదబోగిల మేజర్ పంచాయతీ, మధుర గ్రామం బుడ్డిపేటకు చెందిన రౌతు సాయికుమార్, మీసాల జగన్నాథం లు తమకు కుల ధ్రువీకరణ,ఆదాయ ధ్రువపత్రాలు,అవసరం పడి గత మూడు రోజులుగా సచివాలయాలు చుట్టూ తిరుగుతున్నా ఫలితం శూన్యం, మీ సేవలో రిజిస్ట్రేషన్ చేసుకుందామంటే మీ సేవా సర్వర్ పనిచేయడం లేదు, లబ్ధిదారులు పడుతున్న ఇక్కట్లకు ప్రధాన కారణం, అందుకు సంబంధించిన డిజిటల్ అసిస్టెంట్లు రెండు సచివాలయాల్లోనూ లేకపోవడం గమనార్హం.. సిపిఎం పార్టీ మండల నాయకులు గవర వెంకటరమణ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అందించాలని సదుద్దేశంతో ప్రజలకు అన్ని శాఖలను ఒకే దగ్గరకు అందుబాటులోకి తీసుకురావాలని, మరియు మండలంలో గల మారుమూల గ్రామాల ప్రజలు పనులపై రోజులు కొద్దితమ సొంత పనులు మానుకుని మండల కార్యాలయాలు చుట్టూ తిరగె పని లేకుండా ఈ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. కానీ నేడు అందుకు వ్యతిరేక దిశలో సచివాలయాలు నడుస్తున్నాయని రైతు సేవలైన 1బి, యఫ్ ఎం బి, అడంగల్ కాపీ, విద్యుత్ చార్జీలు బిల్లులు పోనీ మీ సేవలో కడదామంటే అక్కడ వెబ్ సైట్ నిలుపుదల చేయడం వలన పై సేవలు అందుబాటులో లేవని,మండల కేంద్రంలో పదివేల మంది జనాభా కలిగిన పెదబోగిల మేజర్ పంచాయితీ, మండల కేంద్రంలో 1,2 సచివాలయాలండగా సచివాలయం1లో డిజిటల్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీ గా వుంది, సచివాలయం 2లో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ సెలవుపై వున్నారు, ఇందుకు ప్రత్యామ్నాయంగా ఆలోచించాల్సిన సంబంధిత మండల అధికారులు చోద్యం చూస్తున్నారని పంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యామ్నయం ఆలోచించి ప్రజల సమస్యకు తక్షణమే పరిష్కారం చూపించాలని కోరారు.

## కాశీసుబ్బారావు సేవలు అభినందనీయం: ఏఎస్పీ మురళి



**సీతానగరం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:** మండలకేంద్రంలోని సబ్ పోస్టు ఆఫీసు పరిధిలో 32 ఏళ్లు ఏకధాటిగా గ్రామీణ డాక్ సేవక్ గా/ డెలివరీ ఏజెంట్ గా/మెయిల్ బ్యాగ్ తీసుకుని వచ్చి తీసుకుని వెళ్లే వ్యక్తిగా కాశీసుబ్బారావు అందించిన సేవలు ఎంతో అభినందనీయమని పార్వతీపురం పోస్టల్ శాఖ ఏఎస్పీ మురళి కొనియాడారు. గురువారం నాడు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఇటీవల పదవీ విరమణ చేసిన గ్రామీణ డాక్ సేవక్ కాశీ సుబ్బారావు నాగమణి దంపతులను పోస్టల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు,సీతానగరం గ్రామపెద్దలు, యూనియన్ నాయకులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్వతీపురం పోస్టల్ శాఖ ఏఎస్పి మురళి, బొబ్బిలి సబ్ డివిజన్ ఐపిఓ శ్రీనివాసరావులు హాజరై సుబ్బారావు సేవలను కొనియాడారు. పోస్టల్ శాఖలో చిరుద్యోగిగా పనిచేసిన సుబ్బారావు అందరిచేత మంచివ్యక్తిగా పిలవబడటం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతీఉద్యోగి సేవలు సక్రమంగా అందించినప్పుడు సుబ్బారావువలే గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం సబ్ పోస్ట్ ఎస్ పిఎం చిన్ని, స్వామి నాయుడు,యూనియన్ నాయకులు వేణు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, ఈడిఎంసిలు, రిటైర్డ్ బిపిఎంలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వారితోపాటు కుటుంబ సభ్యులు, వివిధశాఖల అధికారులు డాక్టరు దీనకుమార్,ప్రసాద్, సూరిదేముడు, కుమార్ వర్మ,సీతానగరం మండల కేంద్రానికి చెందిన ప్రముఖులు సాలా హరిగోపాలరావు,అరవింద్, మమ్ముల విశ్వేశ్వరరావు, అరిశెట్టి సత్యనారాయణ, కూర్మదాసు శ్రీనివాసరావు, ఈర్ల సూర్యనారాయణ, సుంకరి అప్పారావు, మరిసి వెంకన్న, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మోహన్, శ్రీనివాస శర్మ, వేదపండితులు సీతారామ సత్యనారాయణ వెంకటరమణ, కాశీసుఖేష్, కుటుంబ సభ్యులు కాశీ ఈశ్వర సుబ్రహ్మణ్యం, పి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీత సుబ్బారావు దంపతులను ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత సుబ్బారావు మాట్లాడుతూ తనకు దక్కిన సత్కారం ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించానని అందరితో మంచిగా ఉంటూ ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించి అందరికీ మెరుగైన సేవలు అందించినట్లు తెలిపారు. తన సన్మాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున అందరూ పాల్గొని తనకు సత్కరించడంపట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## చలి వేంద్రాలు ప్రారంభం




**పాలకొండ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ :** నగర పంచాయితీలో గురువారం నాలుగు చలివేంద్రాలను కమీషనర్ ఎస్. జె.వి రత్నం రాజు ప్రారంభించారు. కమీషనర్ మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చేందుకుగాను నగర పంచాయితీ కార్యాలయం సంతమార్కెట్ వద్ద, శ్రీ కోటదుర్గ దేవస్థానం ఏరియాలో, ఆర్.టి.సి కాంప్లెక్స్ వద్ద మొదలగు పట్టణంలో ప్రధాన ప్రాంతాల్లో చలివేంద్రాలను నగర పంచాయితీ ఏర్పాటు చేయడమైనదని అన్నారు. బయటకు వచ్చే ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ టి.జయరాం. ఇన్ చార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ దేవీ ప్రసాద్, నగర పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## జీడిపిక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 24 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, ఇరిడి గ్రామంలో వన్ ధన్ వికాస కేంద్రం ద్వారా జీడిపిక్కల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన జీడిపిక్కలు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని దళారుల బారినపడి మోసపోకండి అని అన్నారు. స్వయంగా వీడీవీకే సభ్యులు ద్వారా జీడిపిక్కలు కొనుగోలు చేయడం జరుగుతుందని, దీని మద్దతు ధర కేజీ రూ.157 లని తెలిపారు. ఈ అవకాశాన్ని జీడీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వన్ ధన్ వికాస కేంద్రం ద్వారా లక్ష రూపాయలు విలువ చేసే టెంట్ హౌస్ సామాగ్రిని మహిళా సంఘ సభ్యులకు పంపిణి చేశారు. అనంతరం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కు చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం రామకృష్ణ, జనసేన సమన్వయకర్త, ఇరిడి ఎంపిటిసి కద్రక మల్లేశ్వరరావు, వీడీవీకే సభ్యులు ఊర్వసి, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, నాయకులు వెంకట్రావు, కొండలరావు, బుజ్జేశ్వర రావు, చిన్న, లక్ష్మణరావు, అప్పల స్వామి, సిసిలు, వివోఏలు, వీడీవీకే సభ్యులు, సచివాలయ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు , జీడి రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## జిల్లాలోని గ్రామాల్లో సందుసందుకి మద్యం బెల్టు షాపులు






- **పార్వతీపురం జిల్లాలో అధికార పార్టీ ప్రతిష్టకు మచ్చ**
- **ఒక్కో గ్రామంలో 2-10 వరకు బెల్ట్ షాపులు**
- **ఒక్కో క్వాటర్ పై రూ.30 నుంచి. రూ.50అదనంగా వసూలు**
- **ఉదాసీనంగా వ్యవహరిస్తున్న జిల్లా ఎక్సైజ్ శాఖ**
- **వైన్స్ షాప్ సిబ్బంది నేరుగా బెల్ట్ షాప్‌లకు సరఫరా...!**

**పార్వతీపురం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ :** పార్వతీపురం జిల్లాలోని అన్ని మండలాల్లో మద్యం బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ముఖ్యంగా పార్వతీపురం జిల్లాలోని పార్వతీపురం పట్టణం, మండలం లలో ని గ్రామాలలో నియోజకవర్గాల్లో బెల్ట్ షాపుల నిర్వాహకుల ఆగడాలు అడ్డు అదుపు లేకుండా కొనసాగు తున్నాయి. బెల్ట్ షాపుల వెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉందనేది బెల్టు షాపులు నిర్వహిస్తే తాట తిస్తామంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా హెచ్చరించినా అధికార పార్టీ నేతలకు చీమ కుట్టినట్లయినా లేదు. పార్వతీపురం జిల్లాలో మద్యం, అన్ని బెల్ట్ షాపులు నిర్వహణ వెనుక తెదేపా నాయకుల హస్తముందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు మండల కేంద్రాల్లో ఉన్న మద్యం షాపుల నిర్వాహకులు షాపులను బార్లుగా మార్చేసి యథేచ్ఛగా షాపుల వద్దే మద్యం లూజుగా విక్రయిస్తూ చక్కగా జేబులు నింపుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు. మద్యం షాపుల నిర్వాహకులు షాపులను బార్లుగా మార్చి అధిక ధరకు మద్యంను లూజుగా షాపుల వద్దే విక్రయిస్తున్న పోలీసులు కానీ, ఎక్సైజ్ అధికారులు కానీ ఆ దరిదాపులకు రావటం లేదు.

మద్యం షాపుల నిర్వాహకులు జిల్లా అంతట ప్రతినెల పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు దండిగా లంచాలతో చేతులు తడుపుతున్నారు. దీంతో మా ఇష్టం. మేము చెప్పిందే రేటు.. అంటూ మద్యం షాపుల నిర్వాహకులు పెట్రేగిపోతున్నారు. అదేమంటే కొన్నిచోట్ల షాపులు, బెల్ట్ షాపుల్లో హస్తం ఉన్న అధికార పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు ఎమ్మెల్యేలకు చెబుతామని బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది. సాలూరు, పాలకొండ, కురుపాం పార్వతీపురం నియోజకవర్గంలో ఈ పరిస్థితి ప్రతి చోటా ఉందనే వార్తలు వస్తున్నాయి. ఈ నియోజకవర్గాల్లో ఎక్సైజ్ అధికారులు మద్యం షాపులను తనిఖీ చేసేందుకురావడానికి కూడా భయపడిపోతున్నట్లు తెలిసింది. సీఎం చంద్రబాబు మద్యం షాపులను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించినా, బెల్ట్ షాపులు తెరిచినా చర్యలు తీసుకుంటామని చేస్తున్న హెచ్చరికలను ఎమ్మెల్యేలు ఏమాత్రం ఖాతరు చేయడం లేదనే విమర్శలు జిల్లా వ్యాప్తంగా వినవస్తున్నాయి. అనేక మండలాల్లోని గ్రామాల్లో మంచినీళ్లు దొరుకుతాయో లేదో తెలియదు కానీ మద్యం మాత్రం బెల్ట్ షాపుల రూపంలో పుష్కలంగా (తరువాయి 7వ పేజీలో)

## భవనాల నిర్మాణాల ప్లాన్‌లు సులభతరం: నాయుడు



**పాలకొండ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణాల ప్లాన్‌ల మం జూరు మరింత సులభతరం చేసిం దని కమీషనర్ ఎస్.జె.వి రత్నం రాజు అన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం ఆర్డీ పి. నాయుడు ఇటీవల రాజాం మున్సిపల్ కార్యా లయంలో రాజాం, పాలకొండ మున్సిపాలిటీలలోని 'ప్లానర్స్ మరియు సచివాలయాల సిబ్బంది' తో సమావేశం నిర్వహించి. దాదాపుగా అన్ని ప్లాన్ ల మంజూరు, అనుమతుల అధికా రాలు స్థానిక మున్సిపల్ కమీషనర్లకు ఇవ్వడం జరిగిందన్నారు. దీనివల్ల 'సక్రమమైన డాక్యుమెంట్లు కలిగిన ప్లాన్ అప్లోడ్ చేస్తే, సాయంత్రానికి మంజూరయ్యే వీలు కలుగుతుందన్నారు. ప్లాన్ ల మంజూరు సులభతరం చేసిన ప్రభుత్వం భవనాల యజమానుల డిక్లరేషన్ తోపాటు ఎల్.టి.పి (ప్లానర్) లను బాధ్యులను చేసిందన్నారు. దీనివల్ల తప్పిదాలు జరిగే అవకాశం ఉండదన్నారు. సాధారణంగా ప్లాన్ రూపకల్పన అంతా ప్లానర్ వద్దనే జరుగుతుంది తప్ప, ఎవరికి వారే ప్లాన్ వేసుకుని అప్లై చేసే కార్యక్రమం ఎప్పుడూ, ఎక్కడా లేనేలేదన్నారు. ఇప్పుడు కూడా అదే ప్రక్రియ జరుగుతోందన్నారు. వేరెవ్వరి 'పరిశీలన (చెక్)' లేకుండా ప్లాన్ దరఖాస్తు సమయంలో కేవలం ప్లానర్ డాక్యుమెంట్లన్నీ సక్రమమేనని ధృవీకరణ చేయాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా పట్టణ ప్రణాళిక ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కొత్తగా ఎల్‌టిపి కొరకు దరఖాస్తు లను స్వీకరించడం జరుగుతున్నదని, ఆశక్తిగల ఎల్.టి.పి (ప్లానర్) లు ధరకాస్తులను నగర పంచాయితీకి సమర్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని ఎంపీపీ అంబళ్ల సుధారాణి చెప్పారు. నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి సాధించిన రోజే దేశాభివృద్ధి సాధ్యమని చెప్పారు. పంచాయతీలను బలోపేతం చేయడానికే పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రజలకు స్వశక్తిని కలిగించడం గ్రామ సమస్యలను స్థానికంగానే పరిష్కరించడానికి ఈ వ్యవస్థ దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్ డి శంకర్ జగన్నాథం, ఎంఇఓలు సూర్యనారాయణ మూర్తి, విజయ్ కుమార్ నాయకులు అంబళ్ల శ్రీరాములు నాయుడు పాల్గొన్నారు.

## సతివాడ పిఏసిఎస్‌ను సందర్శించిన జేసీ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:** జిల్లాలో పూర్తి స్థాయిలో కంప్యూటరైజేషన్ జరిగిన నెల్లిమర్ల మండలం సతివాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎస్ఎస్) కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాదవన్ గురువారం సందర్శించారు. కార్యాలయ సిబ్బంది, డిసిసిబి జిల్లా అధికారులతోనూ మాట్లాడారు. సొసైటీ లో జరుగుతున్న ఆర్థిక లావాదేవీల గురించి అడిగి తెలుసుకున్నారు. సొసైటీ పరంగా ఆర్థిక అభివృద్ధి సాధనకు తీసుకుంటున్న చర్యలపై అడిగిగారు. రైతులకు ప్రయోజన కరమైన సేవలు అందించడంతో పాటు ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సిఇఓ సిహెచ్. ఉమామహేశ్వరరావు, డిసిసిబి డిజిఎం ప్రసాద్, సతివాడ పిఏసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ శ్రీనివాసరావు, నెల్లిమర్ల డిసిసిబి బ్రాంచి మేనేజర్ కె.రజని, సూపరువైజర్ వైవి ఆర్ మూర్తినాయుడు, పిఏసిఎస్ సిఇఓ సన్యాసప్పుడు పాల్గొన్నారు.

## అమాయకులపై ముష్కరుల దాడి హేయమైన చర్య



**రామభద్రపురం, ఏప్రిల్ 24 (మేజర్ న్యూస్ )**కాశ్మీర్లోని పర్యాటకులపై పాకిస్థాన్ ముష్కరులు దాడిచేయడం హేయమైన చర్య అని జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘంనాయకుడు బొద్దూరు శ్రీనివాసరావు అన్నారు. దాడికి నిరసనగా గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి బైపాస్ రోడ్డు వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఏలా ఎక్కడొ ఒక్కడ దగ్గర ముష్కరులు దాడి చేసి అమాయకులను బలిగొనడం విచారకరమన్నారు. అభంశుభం తెలియని అమాయకులపై ఇలాంటి దాడులు చేసిన పాకిస్థాన్కు కేంద్రప్రభత్వం గట్టిగా బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామభద్రపురం మేజరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయం నుంచి బైపాస్ రోడ్డు వరకు నిరసన ర్యాలి నిర్వహించారు.

## బొబ్బిలి రైల్వేస్టేషన్ లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలి



**బొబ్బిలి ఏప్రిల్ 24: మేజర్ న్యూస్:** బొబ్బిలి రైల్వే స్టేషన్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సాయికృష్ణ డిమాండ్ చేశారు. బొబ్బిలిలో గురువారం ఆయన మాట్లాడుతూ బొబ్బిలి రైల్వే స్టేషన్లో ఫ్లై ఓవర్ బ్రిడ్జి మెట్లు ఎత్తుగా ఉండడంతో వృద్ధులు, వికలాంగులు ఎక్కలేని పరిస్థితి ఉందన్నారు. మెట్లు ప్లానింగ్ సక్రమంగా లేదని, మెట్లు ప్లానింగ్ మార్చాలని, లిఫ్ట్, ఎస్కలేటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ చేస్తున్న మహిళలు



**పాచిపెంట/సాలూరు, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:** జమ్మూ కాశ్మీర్లో పహాల్గంలో జరిగినటువంటి ఉగ్ర దాడిని ఖండిస్తూ స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగరాధ ఆధ్వర్యంలో సాలూరు మెయిన్ రోడ్డు యూనియన్ బ్యాంక్ దగ్గర నుండి బోసు బొమ్మ జంక్షన్ వరకు మహిళా మండలి సభ్యులతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్ఫూర్తి మహిళా మండలి అధ్యక్షురాలు బలగరాధ మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గామా కి సంతోషంగా గడపడానికి వెల్లిన పర్యాటకులు పై ఉగ్రదాడి జరపడం దుర్మార్గమని, అంతే కాకుండా మతం పేరు చెప్తూ 27 మంది అమాయకుల ప్రాణాలు అతి దారుణంగా తీయడం బాధాకరంగా ఉందని అన్నారు. భారతదేశంలో కులం మతం జాతి అనే బేధాలు లేకుండా సమానత్వంతో అందరం ఒక తల్లికి పుట్టిన బిడ్డల్లా కలసి బ్రతుకుతూ ఉండడం ఓర్వలేక మతం పేరుతో పాకిస్తానీ ఉగ్రవాదులు అమాయకపు టూరిస్టుల్ని చంపటం అన్యాయమని అన్నారు. భారతీయులుగా ఇలాంటి దుర్మార్గాన్ని ఖండిస్తున్నామని ఇకపై ఇలాంటి అమానవీయ ఉగ్రవాద దాడి మన భారతీయులపై జరగకుండా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చర్యలు చేపట్టి భారతీయ ప్రజలను ఉగ్రవాదుల నుండి రక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి లీడర్ సుగుణ, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



**సీతానగరం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:** మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు తగిలాయి ఎస్సై ఎం రాజేష్ లచ్చయ్యపేట మెయిన్ రోడ్డు వద్ద ఆంజనేయ స్వామి గుడి వద్ద బొబ్బిలి నుంచి పార్వతీపురం వెళు తున్నటువంటి ఆదిమూలం రవికిరణ్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదే సమయంలో పార్వతీపురం నుంచి బొబ్బిలి వైపుకు వెళుతున్న బొలిరో వాహనం ఢీకొట్టడంతో రవి కిరణ్ ద్విచక్ర వాహనంపై నుండి రోడ్డుపై పడిపోవడంతో అతని తీవ్రమైన గాయాలు తగిలాయి . బొబ్బిలి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా అతని మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది రవి కిరణ్ తండ్రి ఆదిమూలం కృష్ణారావు ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయానికి మార్గదర్శకంగా గుమ్మలక్ష్మీపురం మండలం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం ప్రకృతి వ్యవసాయానికి మార్గదర్శకంగా మారుతుందని మండల వ్యవసాయ అధికారి సిహెచ్.ప్రసాదరావు అన్నారు. గురువారం స్థానిక ఐకెపి కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం విస్తరించడానికి ప్రతి శాఖ కలిసి పనిచేయాలని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని, తద్వారా ప్రోత్సహించాలని అన్నారు. రైతు సంక్షేమ కోసం ప్రకృతి దిశగా ముందుకు అడుగేస్తున్న ప్రతి ప్రయోగం భవిష్యత్తు తరాల కోసం ఆరోగ్యకరమైన భూమి ఆహారం అందించడంలో కీలకంగా నిలుస్తుందని సందేశాన్ని ఈ సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం రామకృష్ణ ,సిసి, విఎఎ, ఒబి,విఒఎ ఎపిసిఎన్ఎఫ్ స్టాఫ్ గోళ్ళు అన్నపూర్ణ పాల్గొన్నారు.

## జాబ్ మేళా ద్వారా 4,133 మందికి ఉద్యోగావకాశాలు: ప్రశాంత్ కుమార్



**రామభద్రపురం, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:** జిల్లాలో ఈ ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 37 జాబ్ మేళాలు నిర్వహించి 4 వేల 130మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని స్కిల్ డవలప్మెంట్ జిల్లా ఆఫీసర్ జి.ప్రశాంత్ కుమార్ వెల్లడించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో జాబ్మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రతీ 3 నెలలకు 7 జాబ్ మేళాలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో మెగా డ్రైవ్ నిర్వహించి 20 నుంచి 30 కంపెనీలు ఈ మేళాలో పాల్గొనే విధంగా చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే స్కిల్ హబ్స్ ద్వారా 676 మందికి జిల్లాలో ఇప్పటివరకు శిక్షణ ఇచ్చామని, వీరిలో 473 మందికి ప్లేస్వె సెంట్ కూడా కల్పించామని తెలిపారు. అలాగే జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు కంప్యూటర్స్, సర్వేయర్, టైలరింగ్, ప్యాబ్రికేషన్స్, ఎలక్ట్రికల్లో 3 నెలలపాటు ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్మెంట్ కూడా ఇవ్వనున్నామని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఇటీవల బొబ్బిలి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో 2 వేల మంది యువత పాల్గొన్నారని, వీరిలో 574 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు.

## ఎంటిఆర్ భరోసా వితంతు పెన్షన్ కి దరఖాస్తు చేసుకోండి: ఎంపీడీఓ

**లక్కవరపుకోట, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:** తేదీ 01-12-2023 నుంచి 31-10-2024 వరకు భర్తకు పెన్షన్ డబ్బులు వచ్చి ఏదైనా కారణం వలన భర్త మరణిస్తే వితంతువు పెన్షన్ పెట్టుకోవటానికి ప్రభుత్వమ అవకాశం ఇవ్వడం జరిగింది. అని ఎల్ కోట మండలములో అన్ని గ్రామాల్లోపెన్షన్ అందని వితంతువులు ఎవరైనా ఉంటే సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీఓ ఎస్ అప్పారావు గురువారం విలేకర్లకు తెలిపారు దరఖాస్తు చేయదలచిన వారు భర్త ఆధార్ కార్డు జెరాక్స్ భార్య ఆధార్ కార్డు జెరాక్స్ పెన్షన్ బుక్ జెరాక్స్ (భర్తది )రేషన్ కార్డు జెరాక్స్ భర్త డెత్ సర్టిఫికెట్ జెరాక్స్ దరఖాస్తుకు జతచేయాలి అని ఎంపీడీఓ తెలిపారు ఎల్ కోట మేజర్ పంచాయతీ లో ఎవరైనా వితంతువులు పెన్షన్ అందని వారు ఉంటే సచివాలయానికి రావాలని వెల్ఫేర్ అసిస్టెంట్ తెలిపారు

## ప్రైవేటు బడిలో మెరిసిన ఆణిముత్యం



అరకులోయ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:

తాజాగా విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ మండలానికి చెందిన విద్యార్థిని అద్భుతంగా రాణించారు.అరకులోయ మండల కేంద్రంలోని భారతీయ విద్యా కేంద్రం వారి విజ్ఞాన భారతి (బి వి కె) పాఠశాల విద్యార్థిని పి.దివ్య తేజశ్రీ7600 మార్కులకు గాను 563 మార్కులు సాధించారు.ఈ విద్యార్థిని మండలంలో మొదటి స్థానంలో నిలిచినట్టు పాఠశాల ప్రధానాచార్య విలేకరులకు తెలిపారు.ఇదే పాఠశాల విద్యార్థి జె.అశోక్ కుమార్ 600కు 548 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు.ప్రైవేటు పాఠశాలలో చదివి మండల స్థాయిలో సత్తా చాటిన పి. దివ్య తేజశ్రీ,జె.అశోక్ కుమార్ లకు సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.ప్రైవేటు బడిలో మెరిసిన ఆణిముత్యాలకు అరకు లోయ మండల వర్తక సంఘం ప్రతినిధులు కాపుగంటి. కృష్ణారావు,బేతా రాజారావు, స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం మాజీ చైర్మన్ అప్పలరామ్, ప్రభుత్వ గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకుడు చెడ్డ.గోపీనాథ్, విజ్ఞాన భారతి బోధకులు అభినందించారు.అదేవిధంగా ఏపీ ఆర్ గురుకుల బాల బాలికల పాఠశాలల నుంచి పదో తరగతి పరీక్షల్లో ఆర్.గణేష్ నాయక్,శ్రీ హర్ష,జి. తులసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు తెలుస్తోంది.

## టెన్త్ ఫలితాల్లో 36 శాతం ఉత్తీర్ణత నమోదు



అరకులోయ,ఏప్రిల్ 23,మేజర్ న్యూస్:అరకులోయ మండలంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 36 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు మండల విద్యాశాఖ అధికారి వంతల.త్రినాధరావు తెలిపారు.స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మండలం నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 749 మంది విద్యార్థినీ,విద్యార్థులు హాజరుకాగా వారిలో 276 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. పదో తరగతి పరీక్షల్లో బస్కీ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నుంచి ఒకరు, స్థానిక గిరిజన సంక్షేమశాఖ కేంద్రీకృత ఆశ్రమోన్నత పాఠశాల నుంచి 25 మంది, లోతేరు ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాల నుంచి ఇద్దరు,రవ్వలగుడ గిరిజన సంక్షేమ బాలుర బాలికల ఆశ్రమోన్నత పాఠశాల నుంచి ఏడుగురు, కేబిగుడ గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల నుంచి 8 మంది,కేజీ బీవీ విద్యాలయం నుంచి 15 మంది, క్రీడా పాఠశాల నుంచి 19 మంది,ఏపీ ఆర్ గురుకుల బాలుర పాఠశాల నుంచి 24 మంది,ఏపీఆర్ గురుకుల బాలికల పాఠశాల నుంచి 75 మంది,స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 12 మంది విద్యార్థినీ,విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు ఆయన వివరించారు. ప్రైవేటు పాఠశాలలైన శారదానికేతన్ పాఠశాల నుంచి 15 మంది, విజ్ఞాన భారతి విద్యా కేంద్రం నుంచి 5 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారన్నారు.పదో తరగతి పరీక్షలకు 749 మంది విద్యార్థినీ,విద్యార్థులు హాజరుకాగా, పరీక్షలు రాసిన వారిలో475 మంది విద్యార్థినీ,విద్యార్థులు ఉత్తీర్ణులు కాలేకపోయినట్టు ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నిరంతరంగా సానా పట్టడంతో వారి కృషి ఫలితంగా ఈ ఫలితాలు వెలువడినట్టు మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధరావు తెలిపారు.

## ఐతమ్ జాతీయ స్థాయి సాహితీ పోటీల విజేతలు వీరే




టెక్కలి మేజర్ న్యూస్:24

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఈనెల 23, 24 తేదీల్లో నిర్వహించిన జాతీయ స్థాయి సాహిత్య పోటీల్లో తమిళ నాడు, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్కు చెందిన 9 కళాశాలల నుండి 350 మంది విద్యార్ధులు పాల్గొని తమ ప్రతిభ కనపరిచారని ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్య పరంగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయుటకు 5 విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేశామన్నారు. ఫ్లాష్ ఫిక్షన్ విభాగంలో మొదటి బహుమతిని ఎస్ఆర్ఎం చెన్నైకి చెందిన జి. వివేకవర్ధన్, రెండవ, మూడవ బహుమతులను ఐతమ్కు చెందిన ఎ. సుధారాణి, వి.హర్ష, స్క్రీన్ప్లే రైటింగ్ కాంపిటేష న్లో ఐతమ్ విద్యార్థులు కె.నిఖిల, పి.ఆర్. రోహిత్లు మొదటి, రెండు స్థానాలు పొందగా మూడవ బహుతమతిని ఎచెర్ల శివాణీ కళాశాల, డ్రామాటిక్ పెర్ఫార్మెన్స్లో ఐతమ్ మృదుల బృందం విజేతలుగా ఎంపికయ్యారన్నారు.

అలాగే ఫిల్మ్ రివ్యూ ఛాలెం జ్లో ఐతమ్ విద్యార్థులు డి.ప్రియా, కె. షర్మిల, కె.నవీన్ కుమార్, లిటరసీ క్విజ్లో పి.కృపా రాణి , కె.జ్ఞానేశ్వర్, పి.ప్రవీణ్లు విజయం సాధించారన్నారు. ఈ పోటీ లను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, బిఎస అండ్హెచ్ విభాగాధిపతులు డాక్టర్ రత్న మణి, డాక్టర్ ఎం. రమణయ్యలతో పాటు డాక్టర్ పాపినాయుడు, నడిమింటి శైలజల పర్యవేక్షణ లో జరిగాయని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతుల్లో అధిక దిగుబడులు: ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం, మేజర్ న్యూస్:

మేలు రకాల విత్తనాలు రైతులకు సరఫరా చేస్తే యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు కలుగుతాయని శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం రాగోలు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పంటలు మేలైన పద్ధతులు సాగు చేసే విధానం పంట దిగుబడ ల పై శిక్షణ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అధిక దిగుబడులు ఇచ్చే పంటలు పండించేందుకు తగిన విత్తనాలను రైతులకు పంపిణీ చేయాలని ఎప్పటికప్పుడు కాలానుకూలంగా, వాతావరణం పరిస్థితులు బట్టి విత్తనాలు పంపిణీ చేయాలని తెలిపారు. ముఖ్యంగా వాణిజ్య పంటలు, అపరాల పంటలు రైతులు ఎక్కువగా ఆసక్తి కనబరచాలని అందుకు తగ్గట్టుగా రైతులకు అవగాహన కల్పించాలి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వివిధ రకాల పంటలు కొత్త రకాల దిగుబడులు ఇచ్చే విత్తనాలు తయారీ పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు స్థానిక నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.


## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు..



డుంబ్రిగుడ, ఏప్రిల్ 24,మేజర్ న్యూస్:-

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని అరకు సంత బయలులో పంచాయితీ సర్పంచ్ జి. శారద ఆధ్వర్యంలో గురువారం జాతీయ పంచాయతీ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎం జన్మన్ లబ్ధిదారులకు గృహ నిర్మాణ పత్రాలు ఆమె చేతులు మీదుగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించిన గృహ నిర్మాణ పత్రాలను లబ్ధిదారులు భద్రపరచుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారి గుణ లక్ష్మి, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ నూతన జిల్లా అధ్యక్షులకు అభినందనలు వెల్లువ



అక్కయ్యపాలెం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి,విశాఖపట్నం జిల్లాలు అధ్యక్షులుగా నియమితులయిన గుడివాడ అమర్నాధ్ మరియు కె.కె రాజు ని కార్పొరేటర్లు, పార్టీ నాయకులు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి,డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్,కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు,కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి,వి.ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలీ,కె.వి.యన్ శశికళ,కోడిగుడ్ల పూర్ణిమ,ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం కావాలి : ఎమ్మెల్యే శంకర్




శ్రీకాకుళం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ : మౌలిక సదుపాయాలు కల్పనలో పూర్తిస్థాయి పారిశుధ్యం ప్రజలకు మార్గదర్శకంగా పంచాయతీలు పనిచేయాలని శాసన సభ్యులు గొండు శంకర్ తెలిపారు. శ్రీకాకుళం పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కార్యక్రమం నిర్వహించారు. కొంతమంది సర్పంచులకు మరియు కొంతమంది ఉద్యోగులకు సత్కరించారు శ్రీకాకుళం నియోజకవర్గం లోని శాలిహుండం సర్పంచ్ కాంక్యాన ఆదినారాయణ ను ఈ సందర్భంగా సత్కరించారు మరింత బాధ్యత విధంగా ప్రజలకు అనుగుణంగా పంచాయతీలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు కలుగుతుందని తెలిపారు. పంచాయతీ వ్యవస్థలో ప్రధానంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పారిశుధ్యం ప్రజలకు అన్నుగుణంగా అధికారులు పనిచేసే విధంగా ఉద్యోగులు ప్రజలతో మమేకం అవ్వాలని అన్నారు. పంచాయతీ వ్యవస్థ దేశానికే పట్టుకొమ్మలాంటిమని అలాంటి పంచాయతీలో మంచి సేవలు అందించే విధంగా ప్రజలకు అందుబాటులోకి రావాలని అలా వచ్చిన నాడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు సర్పంచులు కార్యదర్శులు పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేఎఫ్‌సీ ఇండియా సరికొత్త సాసీ పాప్‌కార్న్

విశాఖపట్నం: కేఎఫ్‌సీ ఇండియా భారతదేశంలోని అతిపెద్ద జెన్‌జీ యూట్యూబర్ క్యారీమినాటితో తొలిసారి భాగస్వామ్యంతో సరికొత్త మెనూను అందుబాటులోకి తీసుకువచ్చిందిఅపూర్వమైన ఆవిష్కరణలో క్యారీమినాటి (అకా అజే నగర్) కలిసి కేఎఫ్‌సీ ఇండియా అత్యుత్తమ, ఫింగర్ లికింగ్ చక్కని సాసీ పాప్‌కార్న్‌ను విడుదల చేసిందికేఎఫ్‌సీ కిచెన్‌లలోకి తొలిసారిగా, జెన్‌జీ ఐకాన్ ప్రవేశిస్తోంది. ప్రస్తుతం 67 మిలియన్ల మంది ఫాలోయర్లు ఉన్న క్యారీమినాటి ఉత్పత్తికి తన పేరును మాత్రమే ఇవ్వలేదు – అతను తన ట్రేడ్‌మార్క్ సాసీనెస్, తన సొంత అభిరుచిని (అక్షరాలా) కేఎఫ్‌సీ కిచెన్‌లోకి తీసుకువచ్చారు.కేఎఫ్‌సీ క్రాస్ క్యారీమినాటి సాసీ పాప్‌కార్న్ చికెన్ ప్రియులకు ఇష్టమైన బైట్ పరిమాణంలో ఉండే చికెన్ పాప్‌కార్న్ మరియు క్యారీ సాసీ వ్యక్తిత్వాన్ని అత్యంత లావుగా ఉండే విధంగా తయారైంది. చికెన్ పాప్‌కార్న్ ఐకానిక్ రుచిని స్పైసీ మరియు టాంగీ నాష్‌విల్లే సాస్‌లో కలపడం ద్వారా 'క్యారీ–ఎడ్'ను ముందుకు తీసుకువస్తోంది.

## ప్రభుత్వ పాఠశాలలో అధిక శాతం ఉత్తీర్ణత



మునగపాక ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ మండలంలో నాగులపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులు అధిక శాతం పాసైనట్లు హై స్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి మురళి నూకలయ్య, హెచ్ఎం కే శంకర్రావు తెలుపుతూ విద్యార్థులను అభి నందించారు, బుద్ధ భవ్య శ్రీ కి 574, పి నవదీపు సూర్య 571, ఎస్ ఉదయాశ్రీ 564 మార్కులు సాధించారని తెలిపారు, మండల ఫస్ట్ ర్యాంకు ఆడారి లక్ష్మీ గణేష్ 600 కి 58 6 మార్కులు తెచ్చుకొని మండలం మొత్తం మీద మొదటి ర్యాంకులో ఉన్నది

## నేరేడు బంద లో ఉచిత వైద్య శిబిరం



రావికమతం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ : చీమలపాడు పంచాయతీ ఏజెన్సీ గ్రామం నేరేడు బందలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ గ్రామానికి చెందిన కిల్లో ప్రభాస్ మలేరియా జ్వరంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ముందు జాగ్రత్తగా రహదారి సక్రమంగా లేని గ్రామానికి అతి కష్టం మీద ఆరోగ్య సిబ్బంది చేరుకొని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీనిలో 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఇరువురుకు మలేరియా జ్వరం సోకినట్టు నిర్ధారణ అయింది. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని గిరిజనులకు వైద్యాధికారిణి రజిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏపీవోగా హరిప్రసాద్ కు పురస్కారం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ : మండలంలో మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో ఏపీవోగా పనిచేస్తున్న జి. హరిప్రసాద్‌కు ఉత్తమ ఏపీవోగా పురస్కారం అందుకున్నారు. ఈయన ఉద్యోగ పరంగా చేసిన సేవలకుగాను గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలోని జిల్లా పరిషత్ సమావేశమందిరంలో శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయల చేతులు మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. అలాగే అదే కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న విశ్వేరరావుకు, మండల పరిషత్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బోర పార్వతీశ్వరరావులు ఈ పురస్కారాలు అందుకున్నారు. వీరికి ఈ పురస్కారాలు రావటం పట్ల ఎంపీడీవో పి. జయంతి ప్రసాద్, పరిపాలన అధికారి డి. మంగరాణి, డిప్యూటీ ఎండీవో జె. అనందరావు, ఉపాధి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

### అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు గ్రామాల ప్రజలు తాగునీరు అందించాలని, విద్యా ఉపాధి అవకాశాలు కల్పించాలని పెద్ద ఎత్తు వినత పత్రాలు అందజేశారు. టెక్కలి మండలం అక్కువరం గ్రామానికి చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు తమ పాఠశాల ప్రస్తుతం ఎనిమిదో తరగతి వరకు ఉందని వాటిని ఉన్నత పాఠశాలగా మార్చాలని, లేదా యధావిధిగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి విద్యా శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి యదావిధిగా పాఠశాల కొనసాగించాలని ఆదేశించారు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల అవసరాలు దృష్టిలో ఉంచుకుని యూనివర్సిటీ రూ. 38 కోట్లతో నిధులతో నిర్మించిన పరిపాలన భవనం ఈ నెల 26న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలేం వస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభోత్సవం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడుకు కోరారు. ఆయన అధికారులతో మాట్లాడి ప్రారంభోత్సవం చేసేందుకు సన్నద్ధం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు జి.వి.కె.రజిని, పి.జాత, సామ్రాజ్య లక్ష్మి తదితరులు ఉన్నారు. అలాగే సహాయ న్యాయవాదిగా నియమితులైన గొద్దు భాగ్యలక్ష్మి గురువారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మర్యాద పూర్వకంగా కలిసిన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు రవి బాబ్జి, రాంజీ, తదితరులు ఉన్నారు.

## నేడు కోర్టులో వైద్య శిబిరం

విశాఖ పట్నం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: విశాఖ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సదుపాయాన్ని న్యాయ వాదులంతా వినియోగించుకోవాలని బార్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి లాలం పార్వతీ నాయుడు ఒక ప్రకటనలో కోరారు. బీపీ, షుగర్, ఈ సీ జీ, లివర్, కిడ్నీ, నేత్ర, దంత సంబంధిత పరీక్షలు నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. ఎం ఎస్ ఎన్ చారిటబుల్ ట్రస్ట్ తో కేర్ హాస్పిటల్, ఈక్విట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4వ రకూ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## పదివ తరగతి ఫలితాల్లో 594 మార్కులు సాధించిన వర్షిని



కోటబొమ్మాళి, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ : మండలం విశ్వ నాధపురం వంచాయతీ, ఆనందపురం గ్రామానికి చెందిన నేతింటి సింహాచలం కుమార్తె నేతింటి వర్షిని బుధవారం విడు దల్కెన 10వ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించి వర్షిని శ్రీ చైతన్య విద్యసంస్థలోని కొమ్మా ది బ్రాంచ్లో చదువు కుం ది. తల్లి గృహినిగా, తండ్రి సిం హాచలం రైతు, రైతు కుటుం బానికి చెందిన వర్షిని తన ఉత్తమ ప్రతిభ కనబరిచి 594 మార్కులు సాధించి అటు పాఠశాలకు, ఇటు తల్లిదం డ్రులుకు మంచి తీసుకువచ్చిదని అనందం వ్యక్తం చేశారు.

# సమస్యలు పరిష్కారానికే పల్లె నిద్ర

### మర్రిగూడ లో ఎమ్మెల్యే మామిడి వెల్లడి



కొత్తూరు ఏప్రిల్ 24(మేజర్ న్యూస్)ప్రభుత్వం తలపెట్టిన స్వర్ణ గ్రామ పథకం లో భాగంగా పాతపట్నం నియోజకవర్గం హిర మండలం మండలం మర్రిగూడ గిరిజన గ్రామంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పల్లెనిద్ర చేశారు. మర్రిగూడ లో రెండు రోజులు పల్లె నిద్ర చేశారు. ఉదయాన్నే లేచి కాల కృత్యాలు నిర్వహించిన అనంతరం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకొన్నారు వీధుల్లో పర్యటించిన ఆయన మురుగు కాలువలు, సిసి రోడ్లు, మంచినీటి బావులు, నీటి సౌకర్యం ఎలా ఉంది తదితర సమస్యలను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసు కొన్నారు.గ్రామస్తులు సహకారం తో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ఉదయం నిద్ర లేవగానే గ్రామస్తుల నుండి వినతులు స్వీకరిస్తున్న సమయంలో గిరిజనులు పండిస్తున్న అటవీ ఉత్పత్తుల గిట్టుబాటు ధర పై గ్రామస్తుల తో మాట్లాడుతుండగా, గిరిజనులు పండించిన ఉత్పత్తులు ఆటోపై అమ్మకానికి తీసుకొని వెళుతుండగా, ఆటో ను ఆపి ఉత్పత్తులు పరిశీలించి గిట్టుబాటు ధర ను అడిగి తెలుసుకొన్నారు. ఆటోలో ఉన్న ఉత్పత్తులు మొత్తం ఎమ్మెల్యే కొనుగోలు చేశారు. గిరిజన ఉత్పత్తులకు మద్దత్తు ధర లభించేందుకు మర్రిగూడ లో వారాంతపు సంత ఏర్పాటు కు కృషి చేస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మర్రిగూడ గిరిజన గ్రామాల్లో 8కోట్ల రూపాయలు వ్యయం తో రోడ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇవి కాకుండా మురుగు కాలువలు సిసి రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం కృతనిత్యం ఉందని తెలిపారు.

## పంచాయతీరాజ్ తో పౌర సేవలు సులభం




ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం కత్యాచార్యులపేట గ్రామ సచివాలయంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమం సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక స్వపరిపాలన, సామాజిక సాధికారిత, వికేంద్రీకరణతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామాల్లో రక్షిత తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు, రోడ్లు, కాలువలు పౌర సేవలు, అందరికీ సమానంగా అందించేందుకు సచివాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. అందరి సహకారంతోనే అభివృద్ధి బాటలో నడిపించేందుకు ఆస్కారం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ అనుమతుల మంజూరు లైసెన్స్ కు దరఖాస్తులు

ఆమదాలవలస, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్

ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలోని భవన నిర్మాణం అనుమతుల మంజూరు లైసెన్స్ కు టెక్నికల్ సర్వేయర్ లైసెన్స్ స్ట్రక్చరల్ ఇంజనీర్ గా లైసెన్స్ పొందుటకు గాను ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని ఇన్చార్జ్ కమిషనర్ ఏపీఎస్ జాన్సన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటిఐ సివిల్ డిప్లమో సివిల్ మరియు బీటెక్ సివిల్ అభ్యర్థులు పురపాలక సంఘ కార్యాలయానికి నేరుగా గాని లేదా ఏపీఓ బిపిఎస్/ ఏపీ డి పి ఎం ఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సమాజాన్ని జాగృతం చేసే సందేశాత్మక చిత్రమే 'నేనెవరు'.... స్టార్ట్ మేకర్ సత్యానంద్



విశాఖపట్నం, ఏప్రిల్ 24 సమాజాన్ని జాగృతం చేస్తూ, వ్యవస్థను మంచి మార్గంలో నడిపించే దృక్పథం తో నిర్మిత మౌతున్న 'నేనెవరు' చిత్రం విజయవంతం కావాలని స్టార్ట్ మేకర్ సత్యానంద్, ప్రముఖ విద్యా వేత్త ఆల్వార్ దాస్ విద్యాసంస్థల అధినేత సుంకరి రవీంద్ర అకాంక్షించారు. జై చిరంజీవి మూవీ మేకర్స్ బేనర్ పై సరికొండ మల్లేష్ సమర్పణ లో తన్నీరు చిరంజీవి రచన, దర్శకత్వం లో రూపొందుతున్న ప్రొడక్షన్ నెంబర్ 2,నేనెవరు చిత్రం ఎంవీపీ సెక్టర్ సిక్స్ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మొదటి సన్నివేశానికి సత్యానంద్, రవీంద్ర క్లాప్ కొట్టి ప్రారంభించారు. అనంతరం హీరోయిన్ దీపికా డైలాగ్ తో షూటింగ్ కొనసాగింది. ఈ నేపథ్యంలో సత్యానంద్, సుంకరి రవీంద్ర మీడియతో మాట్లాడుతూ నేనెవరు చిత్రం వినూత్న రీతిలో అన్ని వర్గాల ప్రేక్షకులు ఆదరించే చిత్రంగా రూపొందుతుందన్నారు. దర్శక,నిర్మాతలు రెండు కళ్లుగా చిత్రాన్ని సమాజశ్రేయస్సు కోసం నిర్మించడం అభినందించక తప్పదని ప్రశంశించారు. ఇటువంటి చిత్రాలను ప్రేక్షకులు అందరిస్తారని అన్నారు. నిర్మాత అండేకార్ జగదీష్,దర్శకుడు చిరంజీవి మాట్లాడుతూ ఓ అనాధ తన జీవితంలో సాధించిన విజయమే నేనెవరు చిత్రమన్నారు. ఈ చిత్రం లో ఓ అనాధ జీవితంలో భిన్నమైన అంశాల విజయమే చిత్ర సారాంశం గా వివరించారు. ఈ చిత్రం లో హీరో, హీరోయిన్ లుగా అభిలాష్, సాయిచరీష్ దీపికా, సోనాక్షి తో పాటు సీనియర్ నటులు సాయికుమార్, తనికెళ్ళ భరణి, జబర్దస్త్ రాజమౌళి, కనకవ్వ,ప్రముఖ పాప్ సింగర్ జానులిరి నటిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సహా నిర్మాతల భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నాపై తప్పడు ఆరోపణలు చేస్తున్నారని పీతల మూర్తి యాదవ్



వన్‌టౌన్, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ తనపై డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దమ్ముంటే వాటిని నిరూపించాలని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ సవాల్ విసిరారు. నగరంలోని నగరంలోని ఒక హెూటల్‌లో గురువారం ఆయన విలే కరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ శ్రీధర్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి తనపై లేనిపోని ఆరోప ణలు చేసారంటూ మండిడ్డారు. నేను ఏవరి మీదనైతే ప్రెస్‌మీట్ పెట తానో.., వారితో నేను కూర్చోని సెటిల్ సెటిల్‌మెంట్‌లు చేస్తానని శ్రీదర్ ఆరోపించారని.. ఆయా ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా తాను సిద్ధమని చెప్పారు. నా వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని చెప్పారని, ఒకసారి వార్డులోకి శ్రీధర్ వచ్చి చూస్తే జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలు కళ్లకు కనిపిస్తాయన్నారు. తాను మాజీ సీఎంతో సహా అనేక మంది నేతలపై అనేక ప్రెస్‌మీట్ పెట్టానని, వారి నుంచి తనకు బెదిరింపుల, భయపెట్టడం, అక్రమ కేసుల పెట్టడం జరిగాయని, అలాంటి వాటికి తాను భయపడే వ్యక్తిని కాదంటూ మూర్తి యాదవ్ చెప్పుకోచ్చారు. కోట్లాది రూపాయలు నాకు అందాయని శ్రీధర్ ఆరోపణలు చేసిన నేపథ్యంలో.. కోట్లాది రూపాయలు ఎవరు ఎప్పుడు ఇచ్చారో జియాని శ్రీదర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే జియాని శ్రీధర్ జీవితమంతా అక్రమాల పుట్ట అని చెప్పుకోచ్చారు. అనేక అవినీతి పనులు, అక్రమాలు, దందాలు, భూ కబ్జాలతో ఎదిగిన వ్యక్తి జియాని శ్రీధర్ అని మూర్తి యాదవ్ ఆరోపంచారు. శ్రీధర్‌కు చెందిన ఏన్ఏడీ కార్ వాష్‌లో 200 గజాలు ప్రభుత్వ స్థలంకబ్జా చేశారని, అలాగే డిల్లీ పబ్లిక్ స్కూల్ స్థలం గెడ్డ పోరంబోకు స్థలమని, దానిని జియాని శ్రీధర్ కుటుంభసభ్యులు అక్రమించుకున్నారన్నారు. ఎటువంటి ప్రత్రాలు, ఎటువంటి పర్మిషన్ లేకుండానే భారీ భవనాన్ని నిర్మించి అద్దెలు వసూళ్లు చేస్తున్నారని చెప్పారు. వీటితో పాటు వివిధ రకాల దందాలు నడిపి కోట్లాది రూపాయలు శ్రీధర్ దోచుకున్నారని, తన వద్ద అన్ని అదారాలు ఉన్నాయని మూర్తి యాదవ్ తెలిపారు.

## ఘనంగా జమ్మిచెరువు అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ ద్వితీయ వార్షికోత్సవం



భీమునిపట్నం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ : భీమునిపట్నం చిన్న బజారు వద్ద ఉన్న "జమ్మి చెరువు అసోసియేషన్ ఆఫ్ వాకర్స్" ద్వితీయ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కందుకూరి రత్నాజీ దంపతులకు మరియు గుడ్ల సత్యనారాయణ రెడ్డి, గుర్రాల పండరీనాథ్ గార్కి సన్మానం చేయడమైనది. "ఆరోగ్య మే మహాభాగ్యము ం వ్యాయామమే దివ్య ఔషధం" అనే నినాదంతో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది నెయిగాపుల జనార్ధన్ రావు హాజరై ఈ అసోసియేషన్ ద్వారా గతంలో కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇక మీదట కూడా సభ్యులు అందరి సహాయ సహకారాలు తో కలిసి చేంఏడతామని జమ్మి చెరువు పార్క్ గతం లో కంటే మంచి అభివృద్ధి చెందిందని వాకర్స్ ఎక్కువ మంది వినియోగిస్తున్నారు అని అధిక సంఖ్యలో మహిళలు కూడా వస్తున్నారని పార్క్ మరికాస్త అభివృద్ధి పనులు కూడా త్వరలో జరగనున్నాయని మాట్లాడారు. రిటైర్డ్ సీనియర్ సిటిజన్స్ దత్తి ఈశ్వరరావు మాస్టర్, జి.వి.యం. సి ఏ.ఇ శంకర్ కుమార్, కిలాన అప్పారావు మాస్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు సంకురుభుక్త జోగారావు ( యువ భారత్ భీమిలి శాఖ కన్వీనర్) అదపాక హేమంత్ శేఖర్ ( జ్యుడీషియల్ డిపార్ట్మెంట్) శేషు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## ఉగ్ర దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



అరకులోయ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: పహల్గాం ఉగ్ర దాడికి నిరసనగా అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం ఆధ్వర్యంలో ఉగ్ర దాడిని ఖండిస్తూ స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు నాలుగు రోడ్ల కోడలి వద్ద మానవహారంగా ఏర్పడి ఉగ్ర దాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ అమాయకులైన పౌరులు, పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం అనాగరిక, అమానవీయ చర్య అని పేర్కొన్నారు.ఉగ్రదాడి దారుణ సంఘటన తనను తీవ్రంగా కలిచి వేసిందని ఆయన చెప్పారు.ఉగ్రదాడిలో మృతి చెందిన తెలుగు వారి కుటుంబాలకు ఎమ్మెల్యే సంతాపం తెలుపుతూ బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మిడి అశోక్,స్వాబి. రామ్మూర్తి, శెట్టి. అప్పాలం, వల్టా సింగి.విజయ్ కుమార్, గుడివాడ ప్రకాశరావు,పాంగి. చిన్నారావు,ఎల్.బి.కిరణ్, పాడి రమేష్,బూర్జ.కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాబార్డ్ లిడ్ బ్యాంకు మేనేజర్ పర్యవేక్షణ



గొలుగొండ ఏప్రి ల్ 24 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలోతాండవ రిజర్వేయర్ లో చేపల వేట నిర్వహిస్తున్న మత్స్యకారులతో గురువారం పొగచెట్లపాలెం గ్రామం లో సమావేశం నిర్వహించిన నాబార్డ్ బ్యాంకు మేనేజర్ సుమిత్ కుమార్.. మత్స్యకారులకు త్వరలో నాబార్డ్ నుంచి రాయితీ ల పై బోట్లు వలలు మోపెడ బండి లు ఇవ్వడానికి ప్రతిపాధనలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు..ఈకార్యక్రమం లో గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు

## ఆదివాసీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి




అరకులోయ,ఏప్రిల్ 24,మేజర్ న్యూస్:ఆదివాసీ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘం కార్యదర్శి కిల్లో.సురేంద్ర,అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు. అరకులోయ మండల కేంద్రంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ ఆదివాసులు గురువారం రాస్తారోకో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర,జిల్లా నాయకులు సురేంద్ర,బాలదేవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలకులు ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ ఆదివాసీలకు ఉపాధి కల్పించాలన్నారు.తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు చెప్పారు.అరుకు గ్రామ సమీపంలోని జైపూర్ కూడలి వద్ద ఎన్నికల ముందు నిర్వహించిన మహాసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పిస్తామని ఆదివాసులకు ఇచ్చిన హామీని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.పాడేరు ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖలో 400 పోస్టులకు నోటిఫై చేసి ఆదివాసులకు కేవలం 24 పోస్టులు మాత్రమే కేటాయించి నోటిఫికేషన్ విడుదల చేయడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు.అయితే ఆదివాసీ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్ట ప్రకారం శాశ్వత నివాసాలకు అనుమతి లేని గిరిజనేతరులకు 376 పోస్టులు కేటాయించడం ఆదివాసులకు తీరని అన్యాయం,ద్రోహం చేయడమే అవుతుందని వారు చెప్పారు. ఇప్పటికైన ఆదివాసులకు నూటికి నూరు శాతం ఉపాధ్యాయ నియామకాలు చేసేందుకుగాను ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఆదివాసులకు న్యాయం చేకూర్చాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి అశ్రద్ధ చేసిన పక్షంలో ఆదివాసీ ప్రపంచం సంఘటితమై ఉద్యమించక తప్పదని కిల్లో. సురేంద్ర, పొద్దు. బాలదేవ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండలశాఖ నాయకులు జి.బుజ్జి బాబు, కె.జగన్నాథం ,కె.ముకుందు,పి. నానిబాబు కె.బుజ్జి బాబు,జి. మల్లేష్,జి. సుబ్బారావు,ఓ. అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో కమిటీ చైర్మన్ సుడిగాలి పర్యటన



అరకులోయ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:అరకులోయ నియోజకవర్గంలో రాష్ట్ర 20 సూత్రాల ఆర్థిక ప్రణాళిక అమలు కమిటీ చైర్మన్ లంక. దినకర్ గురువారం సుడిగాలి పర్యటన జరిపారు.జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఆయన గిరిజన ప్రాంతంలో మొట్టమొదటిసారిగా పర్యటించారు.అనంతగిరి మండలం పైనంపాడు, అరకులోయ మండలం కెబిగుడ,సిమిలిగూడ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో చైర్మన్ పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని గ్రామ సభలో ఆయన గిరిజనులకు హామీ ఇచ్చారు. అనంతరం ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద జోరుగా నిర్మితమవుతున్న ఆదివాసీ గిరిజన కుటుంబాల ఇళ్ళ నిర్మాణాలను చైర్మన్ లంక. దినకర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందాలన్నదే 20 సూత్రాల ఆర్థిక ప్రణాళిక అమలు కమిటీ లక్ష్యమని చైర్మన్ విలేకరులకు తెలిపారు.ఈ పర్యటనలో పలువురు అధికారులు, గిరిజన ప్రజా ప్రతినిధులు, గిరిజన ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకులో సత్తా చాటిన
# పదోవ తరగతి విద్యార్థులు



గొలుగొండ ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ గొలుగొండ మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించింది మొత్తం 74 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవ్వగా 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు పాఠశాల మొత్తం పాస్ శాతం 82%గా నమోదయింది ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కోటీశ్వరులు మాట్లాడుతూ మన గురుకు విద్యార్థులు ప్రతికూల పరిస్థితుల్లోనూ శ్రమించి మంచి ఫలితాలు సాధించు మంచి విషయమని ఇది వారి కృషి టీచర్ల అంకితభావం మరియు తల్లిదండ్రులు సహకారం ఫలితం అని అభిప్రాయపడ్డారు పాఠశాలలో జాన్ దుర్గ బాలాజీ 600కు 556 మార్కులు సంపాదించి మొదటి స్థానంలో రెండో స్థానంలో మార్తి నాగరాజు517 నిలిచారు గురుకులమునకు మంచి పేరు సంపాదించారు అంబేద్కర్ గురుకుల అధ్యాపకులు ప్రతిరోజు ప్రత్యేక క్లాసులు తీసుకుని విద్యార్థులను మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా పరీక్షలకు ముందుకు సాగాలని విద్యార్థులకు విద్యాబోధన చేశారు గురుకులంనకు మంచి పేరు తెచ్చినందుకు స్టాఫ్ ను విద్యార్థులను ప్రిన్సిపల్ కోటేశ్వరరావు అభినందించారు

## కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఘన నివాళులు..



వన్ టౌన్ ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:జమ్మూ కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి కొంతమందిని హత మార్చిన దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తూ, మృతులకు శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు ఘనంగా నివాళులర్పించారు, వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. జహీర్ అహ్మద్ , ఉమ్మడి రాష్ట్రాల రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సూద్ అహ్మద్ ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తూ, కాగడాలు వెలిగించి , కాగడాలతో, జాతీయ జెండాలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఉగ్రవాద దాడిని ఖండించాలని ముక్తకంఠంతో డాక్టర్ జహీర్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు మరియు ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కె.కె రాజు కి శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ శ్రేణులు



అక్కయ్యపాలెం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా నియమితులయిన కె.కె రాజు ని 24 వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి మరియు వార్డు వైసీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో విచ్చలవిడిగా జరుగుతున్న లిక్కర్ అక్రమాలు...

**- వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి.**



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 24: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలో ఉన్న దుకాణాలను మూసేసి, ప్రయి వేటు వారికి కట్టబెట్టి, రాష్ట్రంలో విచ్చలవిడిగా జరుగు తున్న లిక్కర్ అక్రమాలు జరుగుతున్నాయని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి గారు ఆరోపిం చారు. వాటిని కప్పి పుచ్చు కోవ డానికి తెలుగుదేశం పార్టీ, కూట మిలోని నాయకుల చేతిలో లిక్కర్ మాఫియా చేస్తున్న భారీ అవినీతిని దాచిపెట్టడానికి, వైయస్సార్సీపీపై బురదజల్లి, దీనిపై పెద్ద ఎత్తున విషప్రచారం చేస్తోంది, తప్పుడు కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మళ్లిం చడానికి ప్రయత్నాలు చేస్తునే ఉన్నారు, మరోవైపు దోచుకుం టు న్నారు. మద్యం దుకాణాలు కూడా సుమారు కూటమి నాయకులకు, వారికి సంబంధించిన మనుషులకే వచ్చేలా వ్యవహారాన్ని నడిపారు. ఎవరూ అప్లికేషన్లుకూడా పెట్టకో నీయకుండా బెదిరింపులకు దిగారు. ప్రయివేటు దుకాణాలనుంచి 30 శాతం కమీషన్లు తీసుకుంటూ ఇవ్వని వారిపై ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు దాడులు చేయడం రా ష్ట్రం అంతా చూస్తుంది. మద్యం దుకాణాలన్నింటినీ టీడీపీ నాయ కుల ఆధీనంలో ఉన్న మాఫియా చేతిలో తీసుకొచ్చారు. ఏ బ్రాండు అమ్మాలి. ఎంతకు అమ్మాలి.. నిర్ణయాలన్నీ లిక్కర్ మాఫియా చేతిలోనే. ప్రతి క్వార్టర్ బాటిల్పైన రూ.20లకు అమ్ము తున్నారు. ముందస్తు వ్యూహంతో తమకు నచ్చిన ప్రయివేటు కంపెనీతో చంద్రబాబుగారు ఒక టుకడా సర్వే చేయించి, ఆ సర్వే ఆధారంగా వారికి కావాల్సిన బ్రాండ్లు మాత్రమే అమ్మేలా చేస్తున్నారు.ఈ బ్రాండ్లకు సంబంధించిన ఆర్డర్లను తమకు నచ్చిన డిస్టలరీలకు అమ్ముతున్నారు క్వాలిటీ దారుణంగా తగ్గించిన మద్యాన్ని రూ.99లకు అమ్ముతూ, దాని తయారీ కూడా తమకు నచ్చిన డిస్టరీలకు ఇస్తూ, భారీ ఎత్తున దోపిడీకి పాల్పడుతూ, మరోవైపు ప్రజల ఆరోగ్యాన్ని దారుణంగా దెబ్బతీస్తున్నారు. వీలైనంత మేర లిక్కర్ అమ్మకాలు పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. వీలైనంత మేర అవినీతి సొమ్మును దండుకోవడానికి అనధికారికంగా 20 నుంచి 30శాతం మేర లిక్కర్ అమ్మాలని టార్గెట్లు పెట్టారు. పర్మిట్ రూమ్స్ ఏర్పాటు చేసి వాటి నుంచి డబ్బులు వసూలుచేసుకుని భారీ ఆర్జిస్తున్నారు వీధివీధికీ బెల్టుషాపులు ఏర్పాటుచేశారు. ఆ బెల్టుషాపులకు కూడా వేలంపాటలు పెట్టి డబ్బు వసూలు చేస్తున్నారు. వేల కోట్ల రూపాయలమేర ప్రభుత్వ ఖజానాకు నష్టంచేస్తూ, ఆ డబ్బును దోచుకుంటున్న టీడీపీ, కూటమి నాయకుల చేతిలో ఈలిక్కర్ మాఫియా రాష్ట్రంలో నిర్విఘ్నంగా కొనసాగుతోంది. చంద్రబాబుగారు ఒకవైపు ఈ మాఫియాను నడిపిస్తూ, ప్రతి నెల వందలకోట్ల రూపాయలు తనకు, తన పార్టీ నాయకులకు దోచిపెడుతూ, ఆ అవినీతి ప్రజల దృష్టికి వెళ్లనీయకుండా, వైయస్సా ర్సీపీ హయాంలో అత్యంత పార దర్శకంగా తీసుకొచ్చిన లిక్కర్ విధానంపై తప్పుడు కేసులు పెడుతూ, ఆ నీడలో ఈ మాఫి యాను నడిపిస్తున్నారు.వైఎస్సార్సీపీ హయాంలో.. 2019–24 మధ్య ఐదేళ్లలో కొత్తగా ఒక్క డిస్టిలరీకి కూడా అనుమతి ఇవ్వలేదు. మద్యం విధానంలో అక్రమ దందా సాగించే సిండికేట్ వ్యవస్థను పూర్తిగా ఎత్తివేసింది. లిక్కర్ షాపుల నుంచి పూర్తిగా ప్రైవేటు వ్యక్తులను తొలగించింది. ప్రభుత్వ ఆధీనంలోనే అమ్మకాలు సాగించింది. 33 శాతం మద్యం దుకాణాలను తీసివేసింది. షాపుల సంఖ్యను 4,380 నుంచి 2,934కు తగ్గించిందిమద్యం దుకాణాలకు అనుబంధంగా ఉన్న 43 వేల బెల్ట షాపులను, 4,380 పర్మిట్ రూమ్లను రద్దు చేసింది. మద్యం ధరలను షాక్ కొట్టేలా పెంచింది. ఎక్సైజ్కు సంబంధించిన నేరాలకు పాల్పడితే శిక్షలను కఠినం చేసింది. మద్యం విక్రయాల వేళలను కుదించింది. ప్రతి ఊరికి ఒక మహిళా పోలీసును నియమించింది. దీంతో మద్యం అమ్మకాలు బాగా తగ్గాయి ఇంత పారదర్శక వ్యవస్థపై చంద్రబాబు తప్పుడు కేసులు పెడుతున్నాడు. ఆ కేసుల్లో చంద్రబాబు భేతాళ కుట్ర బట్టబయలైంది. టీడీపీ వీరవిధేయ పోలీసు అధికారులతో కూడిన సిట్ నివేదిక సాక్షిగా రెడ్బుక్ కుతంత్రం బెడిసికొట్టిందని తెలియజేశారు

## .ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు



శ్రీకాకుళం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని సింగుపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయి వైద్య సిబ్బంది ప్రజలకు ఏ విధంగా వైద్యం అందిస్తున్నారు, తెలుసుకునేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలు రోగులకు ఏ విధమైన సదుపాయాలు అందుతున్నాయి ఆరా తీశారు పూర్తిస్థాయిలో వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలకు ఏ క్షణంలో ఏ ఆపద వచ్చినా ఆదుకునే విధంగా వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు. వైద్యశాలలో మందులు కొరత లేదని బిల్డింగ్ అవసరం ఉన్నట్లు గుర్తించారు అన్ని సదుపాయాలతో ప్రాథమిక వైద్య కేంద్రాలు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

## రట్టిని గ్రామములో పంచాయతీరాజ్ దినోత్సవం



మెళియాపుట్టి. ఏప్రిల్ 24. మేజర్ న్యూస్... మెళియాపుట్టి మండలం రట్టిని గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వం గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి జనసేన నాయకులు ప్రశాంత్ పూలమాలలు వేశారు.గ్రామం లో అభివృద్ధి పనులు గురించి గ్రామస్తులతో చర్చించారు. పరిసరాల పరిశుభ్రత ,పారిశుధ్య పనులపై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రవీంద్ర జెన్నా ,వాటర్ విడిచి పెడుతున్న శ్యాంసుందర్ జెన్నా ,గ్రీన్ అంబాసిడర్ గౌరేష్ లను ఘనంగా సన్మానం చేశారు. కూటమి నాయకులు ,సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం.



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 24: దేశాభివృద్ధిలో గ్రామ పంచాయతీల పాత్ర%ట% ముఖ్యమైనదని మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి దొర సావిత్రమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు మాట్లాడుతూ పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలని ,వాటిని అభివృద్ధి చేయడం వల్లే దేశ అభివృద్ధి సాధ్య పడుతుందని పిలుపునిచ్చారు. మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మండలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పంచాయతీలను ఎంపిక చేసి వాటిని గౌరవించాలని సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిని మాట్లాడుతూ పల్లెల్లో పారిశుధ్యం, నీటి సౌకర్యం బాగుంటే ఆ గ్రామాలు అభివృద్ధి బాటలో ఉంటాయని చెప్పారు .విశ్రాంతి ఎంపీడీవో చిరంజీవి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ పుట్టుక గురించి , విధుల గురించి వివరంగా వివరించారు .ఈ సందర్భంగా పలువురు సర్పంచులు ,ఎంపీటీసీలు తమ అభిప్రాయాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పంచాయతీల సర్పంచులను ,ఎంపీటీసీలను విశ్రాంత ఎంపీడీవో చిరంజీవి మరియు ఎంపీడీవో సిబ్బంది అరుణ్ ను ఘనంగా సత్కరించారు .కార్యక్రమంలో ఎంపీపీ తో పాటు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు, ఎంపీడీవో చంద్రకుమారి ,ఏవో తిరుపతి పట్నాయక్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట్రావు, విశ్రాంత ఎంపీడీవో చిరంజీవి మరియు మండలంలో ఉన్న అందరూ సర్పంచులు ఎంపీటీసీలు మరియు మండల పరిషత్ సిబ్బంది మిత్రో ,అరుణ్ సచివాలయ సెక్రటరీలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి.యూటీఎఫ్

నరసన్నపేట ఏప్రిల్ 24 మేజర్ న్యూస్: ప్రాథమిక పాఠశాలలు అభివృద్ధి చెందడం ద్వారానే ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ బలోపేతం అవుతుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు కోరారు.శ్రీకాకుళం జిల్లా యూటీఎఫ్ కార్యాలయంలో బదిలీల చట్టం పై అవగాహన సదస్సు జరిగింది . ఈ సమావేశంలో ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ప్రాథమిక పాఠశాల వ్యవస్థను ఫౌండేషన్ పాఠశాల, బేసిక్ ప్రాథమిక పాఠశాల, మోడల్ ప్రాథమిక పాఠశాలగా మార్పుచేసిందని తెలిపారు. ఫౌండేషన్ పాఠశాలలో ఒకరకంగా, బేసిక్ ప్రాథమిక పాఠశాల లో వేరువేరుగా ఎస్ జి టి లను కేటాయింపు చేయడం సరికాదని తెలిపారు.ఫౌండేషన్ పాఠశాల లో కూడా 1:20 గా ఎస్. జి. టి లను నియమించాలని కోరారు.ఉన్నత పాఠశాలలో మిగులు ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలో సమాంతర మీడియం ను అమలు చేయడం ద్వారా సర్దుబాటు



చేయాలని కోరారు యూపీ పాఠశాలలో సబ్జెక్ట్ ఉపాధ్యాయులను కేటాయింపు చేయాలని కోరారు. మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తో సంబంధం లేకుండా ఐదు గురు ఉపాధ్యాయులు,ఐదు తరగతి గదులు, ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బదిలీల చట్టం రావడాన్ని యూటీఎఫ్ స్వాగతం చేస్తున్నామని, పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్స్ జరగడానికి అవకాశం ఉందని తెలిపాం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఆర్. మోహన రావు మాట్లాడుతూ బదిలీలు ,ప్రమోషన్లు, రేషనలైజేషన్ పారదర్శకంగా ప్రభుత్వం నిర్వహించేటట్లు యుటిఎఫ్ కృషి చేస్తుందని, ఏ ఒక్క ఉపాధ్యాయుడికి అన్యాయం జరగకుండా పిల్లలకు నాణ్యమైన విద్య అందించే విధంగా ఉపాధ్యాయుల యొక్క సర్దుబాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని చెప్పారు. నిరంతరం ఉపాధ్యాయులని అంటిపెట్టుకుని వారి సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ చేస్తున్న కృషిని వివరించారురాష్ట్ర కార్యదర్శి %ూ%. కిశోర్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లలో రోజుకు రకమైన కసరత్తు ప్రభుత్వం చేస్తుందని, దీనివల్ల ఉపాధ్యాయుల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నిర్దిష్టమైన ప్రతిపాదనని ఉపాధ్యాయ సంఘాలు ,ఉపాధ్యాయుల ముందు ప్రభుత్వం పెట్టి దాన్ని ఆమోదం తర్వాతే అమలు చేయడం కోసం ప్రయత్నం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమం కోసం యూటీఎఫ్ కృషిచే స్తుందని తెలిపారు.బదిలీలలో వస్తు న్న మార్పులను కార్యకర్తలు పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ఉపాధ్యాయులకు చెప్పాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్. బాబూరావు, బి. శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఏప్రిల్ 24వ తేదీ నుండి మే 30వ తేదీ వరకు జరుగుతున్న బదిలీలు, ప్రమోషన్లు ,రేషనలైజేషన్ కు సంబంధించి జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి కృషి చేస్తామని, జన్యూన్ సమస్యలను ఉపాధ్యా యులు యుటిఎఫ్ జిల్లా కమిటీ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె వైకుంఠరావు సహా అధ్యక్షులు కే దాలయ్య బి ధనలక్ష్మి కోశాధికారి %దీ% రవికుమార్ జిల్లా కార్యదర్శిలు టివిటి భాస్కరరావు జి నారాయణరావు బి శంకర్రావు జి రమేష్ ఎస్.స్వర్ణకుమారి జి సురేష్, అన్నాజీ పి. సూర్యప్రకాష్ ఎంవీ రమణ బి. గౌరీశ్వరరావు జె వి వి రాష్ట్ర కార్యదర్శి. జి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు

# రమేష్ శేఖర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్...



నరసన్నపేట ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ : నరసన్నపేట సీనియర్ క్రికెట్ క్రీడాకారులు ఆధ్వర్యంలో రమేష్ అండ్ శేఖర్ మెమోరియల్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ మే 1వ తేదీ నుంచి నిర్వహించనున్నారు. నరసన్నపేట కళాశాల మైదానంలో నిర్వహించనున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొనేందుకు జట్టు వివరాలతో కూడిన సమాచారాన్ని నిర్వాహకులు జయంత్: 8978909592, రవి: 9885174191, కె. శ్రీను 8919015481, దిలీప్:7793967312 తెలియజేయవల సిందిగా విజ్ఞప్తి చేశారు. నరసన్నపేట సీనియర్ క్రికెట్ క్రీడాకారులు కరకవలస రమేష్, ధర్మాన శేఖర్ జ్ఞాపకార్థం మిత్రబృందం ఆధ్వర్యంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఎంట్రీ ఫీజు 1100 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని, జట్టు సభ్యుల ఆధార్ కార్డులు తప్పనిసరి, టీం సభ్యులందరూ ఒకే రంగు డ్రెస్ కోడ్ కలిగి ఉండాలని నిర్వాహకుల విజ్ఞప్తి చేశారు. నిర్ణీత 10 ఓవర్ల మ్యాచ్లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్, బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్,మేన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులను, రన్నర్, విన్నర్స్ కు ప్రైజ్ మనీ అందజేయబడుతుందని, క్రికెట్ టీం సభ్యులు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా సీనియర్ క్రికెట్ క్రీడాకారులు విజ్ఞప్తి చేశారు

# సంస్థ గత బలోపేత మే లక్ష్యంగా పని చేద్దాం ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 24,మేజర్ న్యూస్:పార్టీ సంస్థ గత బలోపేతమే లక్ష్యంగా పనిచేద్దామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు .శంకర్ పిలుపునిచ్చారు గురువారం స్థానిక 80 అడుగుల రోడ్డులో గల జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సంస్థ గత సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీలో సంస్థగతంగా నియామకాలు చేపడతామని, నిజాయితీగా పార్టీ కోసం శ్రమించిన వారికి గుర్తింపు, గౌరవం కలుగుతుందని చెప్పారు. అలాగే పార్టీలో సంస్థగత నియామకాలకు సంబంధించి అంతా ఏకతాటిపై ఒకే మాట మీద నిలబడి మరింత గొప్పగా పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని, ఎటువంటి విభేదాలకు తావు లేకుండా నియామకాలు చేపడతామని భరోసా ఇచ్చారు . వివాదాలకు తావు లేదని, పార్టీలో అందరికీ సముచిత గౌరవం, గుర్తింపు లభిస్తుందని అన్నారు అంతా కలిసికట్టుగా ఏకగ్రీవంగా నియామకాలు చేపడతామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని ఘనవిజయం వైపు తీసుకువెళదామని అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజారిటీ సాధించాలని వ్యవస్థలను మరింత బలోపేతం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు పూర్తిస్థాయి భరోసా మనం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి పార్టీ అబ్జర్వర్ గా చింతలపూడి రామకృష్ణ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షుడు మాదారపు.వెంకటేష్, అరవల రవీంద్ర జామి భీమ్ శంకర్రావు అలాగే శ్రీకాకుళం, గార, మండలాల నుండి శ్రీకాకుళం పట్టణం నుండి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జిఓఎంఎస్ నెంబర్ 35 ప్రకారం ఈవోపీఆర్డీని, పంచాయతీరాజ్ విభాగంలో డిప్యూటీ ఎంపీడీవోగా నామకరణం చేసినందుకు కోటబొమ్మాళి గ్రామపంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చేసి డిప్యూటీ ఎంపీడీవో జెన్ని ఆనందరావును గురువారం ఘనంగా సత్కరించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నందు మొదటగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఎంపీడీవో పేడాడ జయంత్ ప్రసాద్ అధ్యక్షతన ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో గల పహల్గాం లో జరిగిన ఉగ్రదాడి దుర్ఘటనకు నివాళులర్పించారు. అలాగే మండలంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న పార్వతీశం, ఏపీఓ హరిప్రసాద్, నిమ్మడ పంచాయతీ కార్యదర్శి పల్లి వెంకటేష్, ఎన్ఆర్ఈజీఎస్ కంప్యూటర్ ఆపరేటర్ కణితి విశ్వేశ్వరరావులు పంచాయతీ రాజ్ దినోత్సవ పురస్కారము అందుకున్నందుకు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ.



పలాస,ఏప్రిల్ 24,మేజర్ న్యూస్.భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి ఆరాధన దినోత్సవాన్ని పురస్కరించుకుని పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్య సాయి విద్యావిహార్ గురువారం స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి లో ఉన్న రోగులకు ఫలసహిత ఆహారం,స్వామివారి లఘు చిత్రపఠము,విభూతి స్వామివారి నామముతో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉపాధ్యక్షులు తాళాసు శ్రీను ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి,ఉపాధ్యాయులు దాలేటి , శీనివాస్,రవిశంకర్, సాంబమూర్తి, చిన్నారావు, వివేకానంద,ఋషీకేష్,అశోక్, హేమంతహేమ పాల్గొన్నారు.

# ఉగ్ర దాడి కి నిరసనగా కాశీబుగ్గలో కొవ్వొత్తుల ర్యాలీ.




పలాస,ఏప్రిల్ 24,మేజర్ న్యూస్.

కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా ఫహల్ గాం లో యాత్రికులపై ఉగ్రదాడికి నిరసనగా..మరియు ఉగ్రదాడిలో మరణించిన 28 మంది భారతీయ కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసేందుకు కాశీబుగ్గలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.స్థానిక గ్రీన్ ఆర్మీ వారి ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాలు,ప్రజలు సాయంకాలం ఆరు గంటలకు కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం నుండి ప్రారంభమై శ్రీనివాస్ లాడ్జ్ జంక్షన్ వరకు ర్యాలీ చేపట్టారు.అనంతరం మానవహారం నిర్వహించి పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ఉగ్రవాద చర్యలను..మారణ హెూమాన్ని ముక్తకంఠంతో ఖండించారు..ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ మరియు గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల. గోపాల్ మాట్లాడుతూ.. మమతం పేరుతో.. జరిగిన మారణ హెూమాన్ని.. ఖండిస్తూ సెక్యులర్ దేశంలో అన్ని మతాలు కులాలు సమానమని..అన్నింటికీ మించి మానవత్వం గొప్పదని చెప్పారు...సీనియర్ నాయకులు దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ.. అమాయకులైన యాత్రికుల ప్రాణాలు తీయడం అనేది మంచి చర్య కాదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిన్ని,మామిడి ప్రసాద్, ధర్మారావు,ఉత్తరాంధ్ర జీడి కార్మికుల నాయకులు తెప్పల అజయ్ కుమార్,మద్దిల రామారావు,లోకనాథం,ప్రశాంత సాయి మోహన్ రావు,పలాస వాసి దిలీప్,పవన్ పుత్ర ఫాల్గుణ రావు,చిన్నాచారి,తిరుపతి సొర్ర,ప్రసాద్,ప్రతాన్ సాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ ల నిర్వహణ కోసం
# మాత్రమే రోడ్లు వేసారా

**క్వారీ లారీలు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వాహనదారులు**



పద్మనాభం,ఏప్రిల్ 24,మేజర్ న్యూస్:

పద్మనాభ మండలంలోని పలు క్వారీల నుంచి నిత్యం ఇతర ప్రాంతాలకు క్వారీ రాయిని వివిధ రూపాల్లో తరలించడం జరుగుతుంది. కానీ క్వారీ నుంచి రాయిను లారీలకు అధిక లోడ్ వెసినప్పుడు డోర్లు సరిగా వేయకపోవడం వలన అవి ప్రధాన రహదారులు గుండా ప్రయాణించినప్పుడు ,వేగంగా ప్రయాణించడం వలన రోడ్లపై రాళ్లు కుప్పలు కుప్పలుగా పడిపోయి ఇతర వాహనాలు వెనుక నుండి వచ్చినప్పుడు రోడ్డుపై పడిన రాళ్ల కుప్పల పైనుంచి వెళ్లిన వాహనాలు జారీ పడిపోయి వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయి. స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్ రోడ్డు వద్ద రాళ్ల కుప్ప గత రెండు రోజులుగా పడి ఉండగా, వాహనదారులు జారి పడిపోవడం జరిగినది. దీనిపై స్పందించిన వాహనదారులు ఈ రోడ్డు ప్రధాన రహదారి అయినప్పటికీ, కేవలం క్వారీల నిర్వహణ కోసం వేసిన రోడ్డు లాగా , వారి వ్యాపారాలు నిమిత్తం వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే ఇదే రహదారి గుండా సంబంధిత అధికారులు వెళు తున్నప్పటికీ, కనీసం పట్టించుకోవడంలేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి రోడ్లపై క్వారీ వాహనాలను, అదిక లోడుతో వెళ్లే వాహనాలను, చెక్ చేసి వారిపై తగు చర్యలు తీసుకుంటారని వాహనదారులు కోరుకుంటున్నారు.

## 12 సంవత్సరాలుగా శత శాతం ఉత్తీర్ణత
# సాధిస్తున్న గోస్తనీ విద్యాపీట్ హై స్కూల్



పద్మనాభం,ఏప్రిల్ 24,మేజర్ న్యూస్:

పద్మనాభం మండలం గోస్థనీ విద్యాపీట్ హై స్కూల్ విద్యార్థులు గత 12 ఏళ్లగా శత శాతం ఉత్తీర్ణతతో విజయ బేరి మోగిస్తున్నట్లు గోస్తనీ స్కూల్ వ్యవస్థాపకులు కె సూరిబాబు తెలియజేశారు. ఈ ఏడాది కూడా శత శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, వారిలో 15 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు వచ్చినట్లు తెలియజేశారు. 582 మార్కులతో లోకవరపు పర్ణిక స్కూల్లో అత్యధిక మార్కులు సాధించినట్లు తెలియజేశారు. పది ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అందరికి ఆ పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ మరియు వ్యవస్థాపకులు అభినందనలు తెలియజేశారు. వ్యవస్థాపకులు కె సూరిబాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది గత ఏడాది కంటే మిన్నగా విద్యాబోధన, క్రమశిక్షణ విద్యార్థులకు అలవాటు చేయడంతో పాటు, చిత్తశుద్ధితో అధ్యాపకులు కూడా ఉత్తమ బోధనలు అందించడం వల్లే శత శాతం ఫలితాలు సాధించగలిగామని తెలియజేశారు.

# అభివృద్ధి పనులకు విఘాతం కలిగించడం సరికాదు.

## పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు.



పలాస,ఏప్రిల్ 24 మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ జంట పట్టణాల లో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎవరు విఘాతం కలిగించవద్దని అలా చేస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు హెచ్చరించారు. ఈ సందర్భంగా కమీషనర్ రామారావు పలు ప్రాంతాలలో అనగా మొగిలిపాడు,కేటీ రోడ్డు,కాశీబుగ్గ పాత బస్టాండు,అన్న క్యాంటీన్ రోడ్డు, ఉదయపురం తదితర ప్రాంతాలలో పర్యటించి శానిటేషన్ ను పరిశీలించి, మెరుగైన శానిటేషను కొరకు సిబ్బంది కి తగు సూచనలు ఇచ్చారు. కాశీబుగ్గ మూడు రోడ్లు జంక్షన్ లో డ్రెయిన్ సిల్ట్ మరియు వేస్ట్ ను క్లియర్ చేయించడం జరిగిందని కమీషనర్ రామారావు తెలిపారు. పురపాలక సంఘం 13 వ వార్డు న్యూ కాలనీలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మంచి నీటిని సరఫరా చేస్తున్న విధానాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. పాత జాతీయ రహదారి లో త్వరలో ప్రారంభించబోయే ఉద్దానం ప్రాజెక్టు మంచినీటి పథకం పైప్ లైన్ పనులలో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఈ పరిశీలనలో భాగంగా కాశీబుగ్గ అక్కుపల్లి రోడ్డు జంక్షన్ పెట్రోల్ బంకు ఎదురుగా గల తాత్కాలిక ఆక్రమణలను గుర్తించడం జరిగింది. తదుపరి సదరు ఆక్రమణదారులను పిలిపించి మాట్లాడడం జరిగిందని తెలిపారు. సదరు ఆక్రమణదారులు వారి ఆక్రమణలను తొలగించుటకు విముఖత చూపించడం వలన జెసిబి తో తొలగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రామారావు మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల అభివృద్ధికి ప్రజలందరూ కూడా సహకరించాలని కోరారు.

# ఎక్సైజ్ దాడులలో బెల్లం ఊటలు ధ్వంసం



మెలియాపుట్టి. ఏప్రిల్ 24. మేజర్ న్యూస్...

మెలియాపుట్టి మండలం అర్చనాపురం గ్రామంలో గురువారం ఎక్సైజ్ శాఖ అధికారులు ముమ్మర దాడులు చేపట్టారు. ఈ దాడులలో 700 లీటర్ల బెల్లం ఊటలను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసినట్లు టెక్కలి ఎక్సైజ్ శాఖ సీఐ మీరా సాహెబ్ తెలిపారు. నాటు సారా వల్ల కలిగే నష్టాలను అవగాహన కల్పించారు. నాటు సారా తయారు చేసిన వారిని, వారికి బెల్లం సరఫరా చేస్తున్న వారిని గుర్తించి త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు. సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు . ఈ దాడులలో ఏ ఈ ఎస్ టి ఎఫ్ పలాస పొందూరు టెక్కలి, స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు.ఖ

# ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం.



నందిగాం: ఏప్రియల్ 24: మేజర్ న్యూస్.

ప్రజాస్వామ్య వ్యవస్థలో పంచాయతీలకి ఒక చక్కటి స్థానం ఉందని నందిగామ మండల పరిషత్ అధ్యక్షులు నడుపూరి శ్రీరామ్మూర్తి అన్నారు ఈ పంచాయతీ వ్యవస్థలు వచ్చినప్పటి నుంచి పంచాయతీలు అన్ని కూడా అభివృద్ధికి నోచుకోని చక్కటి పాలన అందించటానికి దోహదం చేశాయని పేర్కొన్నారు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెనకన అజయ్ కుమార్ మరియు పలు గ్రామాల సర్పంచులు మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పలువురు సేవలకు గుర్తించి సన్మానం చేశారు

## పదో తరగతి ఫలితాల్లో
## అధిక మార్కులు సాధించిన సృజనకు సన్మానం



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే, పి యుసి చైర్మన్ కూన రవికుమార్ ఫేస్ అకాడమీ ద్వారా విద్యార్థులను గురువారం సన్మానించారు. ఆమదాలవలస మండలం తొగరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 586 మార్కులు సాధించిన కొత్తవలస గ్రామానికి చెందిన కూటికుప్పల సృజనను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవడం వలన అధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి అత్యధిక మార్కులు సాధించడంపై అభినందనలు తెలియజేశారు. ఈ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుపై దృష్టి సారించి అధిక మార్కులు సాధించాలని సూచించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు

## కమిషనర్ చేతుల మీదుగా
# వీఆర్పి నూకరాజు మెముంటో



గొలుగొండ ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ గొలుగొండ మండలం లో పప్పు శెట్టిపాలెం ఫీల్డ్ అసిస్టెంట్గా గా పని చేస్తున్న పి నూకరాజు కు ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం 20 25 సంవత్సరం సందర్భంగా పి నూకరాజుకు గ్రామీణ అభివృద్ధి విభాగం జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంలో అత్యుత్తమ పనితీరుపై అమరావతిలో కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందజేశారు ఈ సందర్భంగా పదక సంచాలకులు ఆర్ పూర్ణిమా దేవి ఎంపీడీవో మేరీ రోజ్ ఏపీవో సూర్యమణి పలువురు ఉపాధి హామీ సిబ్బంది వీఆర్పీ నాగరాజుకు అభినందనలు తెలియజేశారు

# మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు



పరవాడ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా కార్యాలయం సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ, అంబెద్కర్ చిత్ర పటానికి ముఖ్య అతిథిగా విచ్చిసిన పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం గ్రామ స్వరాజ్య సాధన కోసం అనేక చర్యలు తీసుకుంటోందని, నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తోందని ఎంపీపీ అన్నారు. పంచాయతీల సిబ్బంది మరియు పాలకవర్గం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి రంగాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఎంపీపీ తెలియజేశారు. దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు మరింత స్వయం సమృద్ధి సాధించి, గ్రామీణ ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎం.పి.డి.ఓ ధర్మ రావు, కో ఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, ఎం.ఈ. ఓ దివాకర్, మాజీ ఆర్.ఈ. సి.ఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వై.సి.పి నాయకులు బొద్దపు చిన్నారావు, పైల రాధ కృష్ణ, వర్రీ హరి, మండల కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం



కశింకోట ఏప్రిల్ 24, మేజర్ న్యూస్‌బీ

కశింకోట మండలం లోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి నరసింగపల్లి సబ్ స్టేషన్ 11 కె.వి తాళ్లపాలెం ఫీడర్ ఆర్ డి ఎస్ ఎస్ పనులు కారణంగా నేడు అనగా 25 శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 2 గంటల వరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె తుని, ఎన్ జి పాలెం, త్రిపురవానిపాలెం, అచ్యుతాపురం చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమ్మదలపాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న యెనుగుతుని,%+% భీమవరం, సింగవరం, అచ్చెర్ల,కోత అచ్చెర్ల, మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని.తాళ్లపాలెం ఏజిల్ ఫీడర్ పరిధిలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ వినియోగదారులకు విద్యుత్ వేళలు మార్పులు ఉదయం 4గంటల నుండి ఉదయం 8గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరా చేయబడుతుందని ఈ ఎస్ రామకృష్ణ తెలిపారు. ఆయా గ్రామాల ఏపీ ఏపీ డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ నాయకుల సేవలో తరిస్తున్న సచివాలయ సిబ్బంది



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:

ప్రభుత్వ కార్యాలయంలో విధి నిర్వహణలో అందరితో కలిసి ఉండాల్సిన సచివాలయ ఉద్యోగులు వైసీపీ నాయకుల సేవలో తరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంఘటన జిల్లాలో గల కసింకోట మండలం భయ్యావరం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బయ్యవరం కు చెందిన వైఎస్ఆర్సిపి మాజీ మండల అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా జన్మదిన శు భాకాంక్షలు చెప్పడానికి వెళ్ళిన బయ్యవరం గ్రామ సచివాలయ అధికారులు మరియు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది తీరుపై ప్రజలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. తమ ఉద్యోగాలు రావడానికి కారణమైన వైసీపీ పార్టీపై అభిమానం తో వ్యవహరిస్తున్న సచివాలయ ఉద్యోగులు వారిని వైసిపి వారి ఇంటికి పంపించిన పంచాయతీ అధికారులపై విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



పరవాడ ఏప్రిల్ 24 మేజర్ న్యూస్

పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు గురువారం పరవాడలో ఘనంగా నిర్వహించారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీలో సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు అధ్యక్షతన గ్రామసభను నిర్వహించిన అధికారులు వీటిలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలతో చర్చించారు అనంతరం గ్రామంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు పంచాయతీ కార్యదర్శి మురళీధర్ పట్నాయక్ మాజీ ఉపసర్పంచ్ పోతల అప్పలనాయుడు జనసేన పార్టీ నాయకులు రెడ్డి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పైల రామచంద్రరావు సచివాలయ సిబ్బంది ద్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్ర దాడులు తీవ్రంగా కలచివేసింది: ఎమ్మెల్యే జగదీశ్వరీ




**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 24 (మేజర్ న్యూస్):** జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం లో పర్యాటకులపై తీవ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. మృతుల కుటుంబాలకు సంఘీభావంగా గురువారం రాత్రి గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గల గాంధీ విగ్రహం నుండి ఎల్విన్ పేట కూడలి వరకు పహల్గాం ప్రాంతంలో ముష్కరుల దాడిలో మృతి చెందిన 26 మంది పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. పర్యాటకులపై ముష్కరులు దాడిచేయడం తీవ్రంగా కలచివేసిందన్నారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన వారిలో ఇద్దరు తెలుగువారు ఉండటం తనకు కలిచివేసిందని అన్నారు. అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రదాడి చాలా హేయమైన చర్య అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, నాయకులు చిన్న, రాజేష్, దొరబాబు, దివాకర్, శివ, మన్మధ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో పదోన్నతి కోటాలో తీవ్ర అన్యాయం.



కే కోటపాడు ఏప్రిల్ 24( మేజర్ న్యూస్) పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగులలో పరిపాలనాధికారులకు ఎంపీడీవో పదోన్నతి కోటాలో తీవ్రమైన అన్యాయం జరిగిందని ఎంపీడీవో కార్యాలయ పరిపాలనాధికారి ఎస్ అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 7వ తేదీన ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం. 35 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా పరిషత్ మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఎంపీడీవో పదోన్నతులను 50 శాతం నుండి 34 శాతానికి తగ్గించారని ఇది ఉద్యోగులకు తీవ్రమైన నష్టం కలుగ చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇ%శ%దుకు నిరసనగా గురువారం వారు నల్ల రిబ్బన్ లను చేతికి కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పి అరుణ జూనియర్ అసిస్టెంట్ జి దివ్య స్వరూప టైపిస్టు బివిఎంఆర్ కుమార్ ఆఫీస్ సబార్డినేట్ అప్పారావు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బోసి ఆటల పోటీలకు ఎంపికైన బాల సరస్వతి



రావికమతం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ : జాతీయస్థాయి బోసి ఆటల పోటీలకు మండలంలో కేబీపీ అగ్రహారం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు నక్కరాజు బాల సరస్వతి ఎంపికయ్యారు. విషయాన్ని మేడివాడ హై స్కూల్ ఉపాధ్యాయుడు, రాష్ట్రస్థాయిలో దివ్యంగా పోట లకు మండలం నుంచి దివ్యాంగులను తీసుకెళ్లిన ఉపాధ్యాయుడు అయినా బొడ్డు మహాలక్ష్మి నాయుడు తెలియజేశారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర స్పెషల్ ఒలింపిక్ క్రీడల సంస్థ సంయుక్తకంగా గురువారం నిర్వహించిన బోసి ఆటల పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరినందుకు అభినందిస్తూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. జూలైలో చత్తీస్ ఘడ్ లో నిర్వహించనున్న జాతీయ స్థాయి దివ్యాంగుల స్పెషల్ ఒలంపిక్ పోటీలో పాల్గొనేందుకు ఎంపిక చేశారు.

## కశింకోటలో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



కశింకోట, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:మేజర్ పంచాయతీ కశింకోట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కశింకోట ఎంపీపీ కలగ లక్ష్మీ గున్నయ్య నాయుడు, ఎంపీడీవో వివి రవికుమార్, మండల విస్తరణ అధికారి వెంకటలక్ష్మి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## నేడు అనకాపల్లి జిల్లా డెవలప్మెంట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం

అనకాపల్లి ప్రతినిధి ,ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు జిల్లాలో గల ప్రజాప్రతి నిధులతో శుక్రవారం మధ్యాహ్నం 3.00గం. లకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అనకాపల్లి జిల్లా డెవలప్మెంట్ కో-ఆర్డినేషన్ మరియు మోనిటరింగ్ కమిటీ (దిశా) సమీక్షా సమావేశం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, వివిధ నియోజకవర్గ శాసనసభ్యులు, జిల్లా అధికారులు పాల్గొననున్నారు.

## మెగా జాబ్ మేళా

అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ శనివారం ఉదయం 9గంటలకు స్థానిక గవర్నమెంట్ హైస్కూల్, గాంధీ గ్రామం నందు దాదాపు 23 పైగా కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తెలియజేశారు. మెగా జాబ్ మేళాకు హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు పదవ తరగతి/ఇంటర్/ఐ.టి.ఐ/ డిప్లొమా/బి.ఫార్మసీ ఫార్మసీ, నర్సింగ్ /డిగ్రీ /బి.టెక్/పి.జి, విద్యార్హతలు కలిగిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో హాజరుకావాలని అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సూచించారు. మరిన్ని వివరాలకు,9494791935, 7981102224 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరములను లో నమోదు చేసుకోగలరని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోవిందరావు తెలియజేశారు.

## పదిలో శత శాతం సాధించిన శ్రీ భారతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు



ఆనందపురం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్

ఆనందపురం గ్రామంలో ఉన్న శ్రీ భారతి విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో శాతం సాధించరాని పాఠశాల డైరెక్టర్ దొంతల రామారావు తెలిపారు పాఠశాల నుండి తొమ్మిది మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారన్నారు .600 మార్కులకు గానుపల్లి వర్షిని 560 ,సియాద్రి సాయి సింధు 530, నరవ జస్వంత్ 515, బంటుపల్లి గాయిని 490,ఆకుల హర్షవర్ధన్ 4 65 ,కంది శైలు 445 గొలగాని హరేంద్ర 435 ,రౌతు పవన్ కుమార్ 416 బంటుబిల్లి లోకేష్ 324 మార్కులు సాధించారన్నారుఈ సందర్భంగా డైరెక్టర్ రామారావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ లో కూడా బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. గురువారం జరిగిన కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ రామారావు, ప్రిన్సిపల్ కృష్ణ ఉపాధ్యాయులు శంకర్ రాజబాబు రాంబాబు పైడిరాజు ఉమామహేశ్వరి విద్యార్థులను మిఠాయిలు పంచిపెట్టి అభినందనలు తెలిపారు



# ఏసీబీ దాడిలో పట్టుబడిన ట్రాన్స్కో ఏఈ

**రైతు విద్యుత్ కనెక్షన్ ఎస్టిమేషన్ కోసం 17వేలు డిమాండ్**

**ఏసీబీ ని ఆశ్రయించిన రైతు బి నరసింహారావు**

**ఏసీబీ డీఎస్పీ బీబీఎస్ఎస్ రావణమూర్తి ఆధ్వర్యంలో గురువారం రాత్రి దాడి**

**లంచం తీసుకుంటుండగా ట్రాన్స్కో ఏఈ ని పట్టుకున్న ఏసీబీ అధికారులు**

**గతంలో ఇదే సబ్ స్టేషన్ లో లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన అప్పటి ఏఈ**



మక్కువ, ఏప్రిల్ 24, (మేజర్ న్యూస్):-మక్కువ ట్రాన్స్కో లో అవినీతి జాడ్యం కొనసాగుతూనే ఉంది. గతంలో ఇక్కడ పనిచేసిన ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ రైతు బోరు బావికి విద్యుత్ కనెక్షన్ మంజూరు కొరకు అధిక మొత్తం డబ్బులు డిమాండ్ చేయడంతో సదరు రైతు ఏసీబీ అధికారులకు పట్టించిన సంగతి విధితమే..! ఈ సంఘటన మరువక ముందే మక్కువ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ బి జోగి నాయుడు గురువారం రాత్రి ఏసీబీ అధికారులు నిర్వహించిన దాడిలో లంచం తీసుకుంటుండగా పట్టు పడ్డారు. వివరాల్లోకెళ్తే.. విజయనగరంలో నివాసముంటున్న బి నరసింహమూర్తి అనే వ్యక్తికి మక్కువ మండలం సరావలస రెవెన్యూ గ్రామంలో భూములు కలిగి ఉన్నారు. సదరు భూములలో ఏర్పాటు చేసుకున్న బోరు బావికి విద్యుత్ కనెక్షన్ నిమిత్తం మక్కువ ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారిని సంప్రదించగా.. ఎస్టిమేషన్ నిమిత్తం 17వేల రూపాయలు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ డిఎస్పి బి వి ఎస్ ఎస్ రామమూర్తిని బాదితుడు ఈ నెల 22వ తేదీన ఆశ్రయించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు వలపన్ని 24వ తేదీ గురువారం రాత్రి 7 గంటల సమయంలో మక్కువ విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ కనెక్షన్ కొరకు ఎస్టిమేసన్ వేసేందుకు 17 వేల రూపాయలు బాధిత రైతులు నుండి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్టు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. లంచం డిమాండ్ చేస్తూ పట్టుబడిన మక్కువ ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ బి జోగినాయుడు ను అరెస్టు చేసి శుక్రవారంనాడు విశాఖపట్నంలో గల ఎసిబి కోర్టు లో హాజరుస్తామని తెలిపారు. ఈ దాడిలో విజయనగరం శ్రీకాకుళం ఏసీబీ సీఐ మహేష్ తో పాటు భాస్కర్ పాల్గొన్నారు.

## కొబ్బరి బొండాల కోసం చెట్టు ఎక్కి జారిపడి వ్యక్తి మృతి



చీపురుపల్లి ఏప్రిల్ 24 మేజర్ న్యూస్: గరివిడి మండలం శివరాం గ్రామానికి చెందిన కోరాడ రామస్వామి (51) గురువారం కొబ్బరి బొండాలు తీసే క్రమంలో చెట్టు నుండి జారిపడి మృతి చెందాడు. చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు ఇచ్చిన సమాచారం మేరకు కొబ్బరి బొండాల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న రామస్వామి గురువారం నాడు చెట్టు పైకి ఎక్కుతుండగా కత్తి జారిపడి కాలుకు గాయమవడంతో చెట్టుపై నుంచి జారిపడ్డారు. గాయపడిన వ్యక్తిని చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మృతి చెందినట్లు పోలీసులు వివరించారు. ఈ మేరకు చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధికి స్థలం కేటాయించాలి



చీపురుపల్లి ఏప్రిల్ 24 మేజర్ న్యూస్: పట్టణంలోని స్మశాన వాటిక అభివృద్ధి కొరకు ప్రభుత్వం సుమారు 20 సెంట్లు స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వ మాజీ విప్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక స్మశాన వాటికలో అభివృద్ధి పనులను జరిపిస్తూ విలేకరులతో మాట్లాడారు. స్మశాన వాటిక పేరుతో రెవెన్యూ రికార్డుల ప్రకారం మూడు ఎకరాల 18 సెంట్లు స్థలం ఉన్నప్పటికీ కేవలం 22 సెంట్లు మాత్రమే ప్రస్తుతం స్మశాన వాటికగా ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. పట్టణం పెరుగుతున్నకొద్దీ స్మశాన వాటిక ఉపయోగం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న స్మశాన వాటికకు ఆనుకుని ఉన్న స్థలాన్ని కేటాయించి అభివృద్ధి కొరకు అధికారులు సహకరించాలని ఆయన కోరారు. కరోనా సమయంలో రోజుకి ఐదు నుండి పది వరకు మృతదేహాలు వచ్చేవని, అటువంటి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు నెలకొన్నాయని ఆయన చెప్పారు. స్మశాన వాటిక పేరుతో ఉన్న స్థలాలన్నీ ప్రస్తుతం కబ్జాకి గురికావడంతో స్మశాన వాటిక స్థలం చిన్నదిగా మారిందన్నారు. రెవెన్యూ అధికారులు దృష్టి సారించి అదనంగా స్థలాన్ని కేటాయించాలని ఆయన కోరారు.

## జమ్మూకాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రదాడికి వ్యతిరేకంగా కొవ్వొత్తులతో ర్యాలీ




బొబ్బిలి, ఏప్రిల్ 24: మేజర్ న్యూస్:బొబ్బిలి పట్టణంలో గురువారం విశ్వహిందూ పరిషత్ బొబ్బిలి" మరియు "శ్రీ హనుమాన్ సేవా సమితి" వారి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయం నుండి మార్కెట్ సెంటర్ లో ఉన్న శ్రీ రామాలయం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ కూడలిలో పాకిస్థాన్ తీవ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. వీరికి మద్దతుగా కళింగ వైశ్య సభ్యులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకుని దక్షిణదేవిడీ జంక్షన్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి అక్కడ తీవ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలువురు హైందవ పెద్దలు మాట్లాడుతూ ఈ తీవ్రవాద చర్యలను ఖండించారు.హిందువులంతా ఏకమై ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని, మనలో ఐక్యతను చాటిచెపుతూ. హైందవ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని పరిరక్షించే బాధ్యతను ప్రతి ఒక్క హిందూ సోదర సోదరీమణులు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బొబ్బిలి సభ్యులు, శ్రీ హనుమాన్ సేవా సమితి సభ్యులు మరియు బొబ్బిలి పట్టణ హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్ గా లక్ష్మణరావు కు అవార్డు



అనందపురం ఏప్రిల్24 మేజర్ న్యూస్ ఆనందపురం మండలం వెల్లంకి పంచాయతీ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు ఉత్తమ సర్పంచ్ గా జిల్లా కలెక్టర్హరింద్ర ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీల్లో పనులు నిర్వహించి పంచాయతీ అభివృద్ధికి పాటుపడిన సర్పంచులను ఎంపిక చేశారు విశాఖ జిల్లా నుండి ఇద్దరు సర్పంచులు ఎంపికగా ఎస్ఆర్ పురం నుండి ఒకరు ఆనందపురం మండలం నుండి ఉప్పాడ లక్ష్మణరావు ఎంపికైనట్లు తెలిపారు ఈ మేరకు మండల ఎంపీపీ మజ్జి శరదా ప్రియాంక జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని లక్ష్మణరావు అవార్డుతో పాటు సన్మానం చేశారు ఈ సందర్భంగా పలువురు మిత్రులు అభిమానులు లక్ష్మణరావు కు అభినందనలు తెలిపారు